# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 544 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :గురువారం10 ఏప్రిల్ 2025

DIGITAL EDITION





# తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనివ్వం

ప్రజా గొంతుక డెస్క్ గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఏఐసీసీ ప్లీనరీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.కులాలు, మతాల మధ్య ప్రధాని మోడీ చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. దేశాన్ని విభజించాలని మోడీ చూస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశమంతా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన చేసి రాహుల్ గాంధీకి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రైతులకు రుణమాఫీ చేసినట్లు చెప్పారు. మోడీ, బీజేపీ నేతలు గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.గాంధీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ బీజేపీని అడుగుపెట్టనివ్వమని కీలక ప్రకటన చేశారు. గతంలో బ్రిటీష్ వాళ్లను దేశం నుంచి తరిమి కొట్టినట్లే బీజేపీనీ తరిమి కొట్టాలని.. ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయని హాట్ కామెంట్స్ చేశారు

## ఐదు ఎకరాల్లో
# సీఎం చంద్రబాబు ఇల్లు

ప్రజా గొంతుక డెస్క్ అమరావతిలో సీఎం చంద్రబాబు సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ కు సమీపంలో సుమారు ఐదు ఎకరాల స్థలంలో సీఎం చంద్రబాబు సొంత ఇంటిని నిర్మించుకుంటున్నారు.ప్రస్తుతం రాజధాని ప్రాంతంలోని ఉండవల్లిలో అద్దె ఇంట్లో నివసిస్తున్న చంద్రబాబు కుటుంబం అమరావతిలో సొంత ఇల్లు నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నారు. దీంతో గత ఏడాది డిసెంబరులో స్థానిక రైతుల నుంచి ఐదు ఎకరాల భూమిని కొనుగోలు చేసిన సీఎం చంద్రబాబు బుధవారం భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు.బుధవారం నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమానికి చంద్రబాబుతోపాటు సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ హాజరయ్యారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సమీప బంధువులను మాత్రమే ఆహ్వానించారు





## మామిడి రైతులపై
# ట్రంప్ దెబ్బ



ప్రజా గొంతుక డెస్క్ అధ్యక్షుడు డొనాల్డ్ జే ట్రంప్ మొదలుపెట్టిన టారిఫ్ యుద్ధం దెబ్బ ప్రపంచదేశాలమీద ఎలాగ ఉండబోతోందో క్లారిటి లేదుకాని తెలంగాణ మీద మాత్రం గట్టిగానే పడబోతోంది.తెలంగాణ మీద ఏ విధంగా పడబోతోంది అంటే మామిడిపండ్ల ఎగుమతుల రూపంలో. మనదేశంనుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల మీద ట్రంప్ 26 శాతం పన్నులు విధించాడు. ట్రంప్ విధించిన 26 శాతం పన్నుల పరిధిలోకి ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, దుస్తులు, ప్రాసెస్డ్ ఫుడ్ తో పాటు వ్యవసాయ ఉత్పత్తులు కూడా వస్తాయి. ఈవ్యవసాయ ఉత్పత్తుల్లోనే మామిడిపండ్లు కూడా ఉన్నాయి. ప్రతి వేసవిసీజన్లో మనదేశంనుండి అమెరికాకు లక్షల టన్నుల్లో మామిడిపండ్లు ఎగుమతి అవుతుంటాయి. ఇకనుండి ఎగుమతులపైన ట్యాక్సుల ప్రభావం గణనీయంగా పడబోతోంది.దేశంమొత్తంమీద మామిడిపండ్ల ఉత్పత్తిలో తెలుగురాష్ట్రాల షేర్ చాలా ఎక్కువగా ఉంటుంది. తెలుగురాష్ట్రాల్లో 7,64,500 ఎకరాల్లో మామిడిపండ్ల సాగు జరుగుతోంది. ప్రతి సీజన్ లో సుమారు 24 లక్షల టన్నుల మామిడిపండ్ల ఉత్పత్తి జరుగుతోంది. 24 లక్షల టన్నుల మామిడిపండ్ల ఉత్పత్తిలో చాలావరకు ఆస్ట్రేలియా,జపాన్, న్యూజిల్యాండ్, సౌత్ ఆఫ్రికా, బహరైన్, నేపాల్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇవికాకుండా అమెరికాకు మాత్రమే 45 వేల టన్నుల మామిడిపండ్లు ఎగుమతవుతాయి. ఈ 45 వేల టన్నుల్లో కూడా తెలంగాణనుండి రు. 250 కోట్ల విలువైన సుమారు 15 వేల టన్నుల మామిడిపండ్లు అమెరికాకు వెళతాయి. పోయిన సీజన్ వరకు అమెరికాలోకి దిగుమతయ్యే మామిడిపండ్ల మీద అమెరికా ప్రభుత్వం 0-5 శాతం మధ్యలో ట్యాక్సులు విధించింది.ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత అంటే తాజాగా ప్రతీకార పన్నులు యుద్ధంలో మామిడిపండ్ల మీద దిగుమతి సుంకం 26 శాతానికి పెంచాడు.



# కొత్త రైల్వే లైన్‌కు గ్రీన్ సిగ్నల్..!

ప్రజా గొంతుక డెస్క్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర మంత్రివర్గం గుడ్‌న్యూస్ చెప్పింది.రేణిగుంట %-% కాట్పాడి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ. 1,332 కోట్లు ఖర్చు చేస్తామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. డబ్లింగ్ పనులతో రాయలసీమ ప్రాంతానికి మొత్తం చాలా లబ్ధి చేకూరుతుందన్నారు కేంద్ర మంత్రి.దూరం తక్కువే అయినప్పటికి ఈ లైన్ చాలా కీలకమన్నారు అశ్విని వైష్ణవ్. ఏపీలోని చిత్తూరు, తిరుపతి జిల్లాలు, తమిళనాడులోని వెల్లూరు వరకు ఈ ప్రాజెక్ట్ కీలకమన్నారు. పర్యాటక రంగంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ దోహదం చేస్తుందన్నారు. తిరుపతి - పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులతో 104 కిలోమీటర్ల మేర కొత్త లైన్ నిర్మాణం చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఆంధ్ర , తమిళనాడు రెండు రాష్ట్రాలకు ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగమన్నారు అశ్విని వైష్ణవ్.

# కోలుకుంటున్న పవన్ చిన్న కుమారుడు

ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఇటీవల ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. సింగపూర్ లోని ఓ స్కూల్ లో జరిగిన అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ చిక్కుకున్నాడు.ప్రమాదంలో చేతులు, కళ్ళకు స్వల్ప గాయాలు అయ్యాయి. పొగ ఊపిరితిత్తుల్లోకి వెళ్లడంతో కాస్త ఇబ్బందిపడ్డాడు. ఇక విషయం తెలుసుకున్న పవన్ విశాఖ నుంచి సింగపూర్ కు వెళ్లారు. మరో వైపు మెగాస్టార్ చిరంజీవి కూడా భార్య సురేఖతో కలిసి సింగపూర్ వెళ్లారు. అగ్నిప్రమాదంలో చిక్కుకున్న మార్క్ శంకర్ కు సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. కాగా మార్క్ శంకర్ కు పెద్దగా ప్రమాదమేమీ లేదని, క్షేమంగానే ఉన్నాడని పవన్ కళ్యాణ్, చిరంజీవి తెలిపారు.మార్క్ శంకర్ కు ప్రమాదం జరిగిందని తెలిసి సినీ ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని పోస్ట్ లు షేర్ చేశారు. తాజాగా సింగపూర్ ఆసుపత్రి నుంచి మార్క్ శంకర్ ఫోటో విడుదలైంది. మార్క్ శంకర్ క్షేమంగా ఉన్నట్టు ఈ ఫోటో చూస్తే అర్ధమవుతుంది. మార్క్ శంకర్ హెల్త్ అప్డేట్ తెలిసి అభిమానులు ఊపిరి పీల్చుకుంటున్నారు.



# అకాల వర్షాలు వలన నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలి....

## దివ్వెల వీరయ్య డిమాడ్..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





నోటికొచ్చిన పంట భూమి పాలైంది సీపీఎం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య డిమాండ్.ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోఅకాల వర్షాలు, ఈదురు గాలులతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపియం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య డిమాండ్ చేశారు.ఎర్రుపాలెం మండలంలోని బీమమవరం, గుంటూపల్లి గోపవరం పలు గ్రామంలో సిపియం పార్టీ రైతు సంఘం నాయకులు పర్యటించి అకాల వర్షాలు, ఈదురు గాలుల వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.రైతులను అడిగి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతు సంఘం,సిపియం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ.. నోటికొచ్చిన పంట భూమి పాలైందని అన్నారు. జిల్లాలో అకాల వర్షాలు ఈదురు గాలులతో పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.మొక్కజొన్న, వరి మామిడి సపోట బొప్పాయి జామ తదితర పంటలకు వేలాది ఎకరాలలో నష్టం వాటిల్లిందని చెప్పారు. అప్పులు చేసి పంటలకు పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయి దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని చెప్పారు. పంటలకు జరిగిన నష్టాలను తక్షణమే నమోదు చేసి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.అన్ని పంటలకు పంటల బీమా పథకం వర్తింపజేయాలన్నారు. నష్టపోయిన రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వానలు ఈదురు గాలులు పరిపాటిగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విపత్తు సహాయం కింద ఖమ్మం జిల్లా కూ నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఆహారధాన్యాల కు ఎకరాకు రూ.25 వేలు,వాణిజ్య పంటల కు ఎకరాకు రూ. 40,000 పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లమోతు హనుమంతురావు షేక్ జాని గొల్లపూడి చిన్న కోటేశ్వర రావు విశ్వనాధం వేమిరెడ్డి కృష్ణరెడ్డి,సొసైటీ డైరెక్టర్ శ్రీహరి నారాయణ మందడపు భాస్కరరావు అనూమోలు మోహన్ రావు వేంకట కృష్ణ పలువురు రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాంగపరిరక్షణకు ప్రతిఒక్కరునడుం బిగించాలి.

## పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ పిలుపు....

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలో స్థానిక రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ సమావేశం నిర్వహించడం అయినది, ఈ సమావేశంలో ముఖ్య అతిదులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మధిర నియోజగవర్గం ఇంచార్జ్ శ్రావణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్థిరత్వానికి పునాది కాగా బీజేపీ ప్రభుత్వం దీన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బీజేపీ పాలన కొనసాగుతోందని రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ ప్రభుత్వం పై దేశం వ్యాప్తంగా ప్రజలు గట్టిగా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో ముందడుగు వేస్తోందని తెలిపారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేసారు. గత పదేళ్లుగా రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని దీని పై దేశ ప్రజలు ఒకటిగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో భాగంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ బీజేపీ ప్రభుత్వం పై ప్రజలకు వివరించాలి అని అన్నారు..ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా జిల్లా ఓబీసీసీఎల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బలా సౌజన్య నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమటి నవీన్ రెడ్డి మధిర మండల పట్టణం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పి.జె.కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

### ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కె.నరసింహ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

వేసవి తాపాన్ని దృష్టి లో ఉంచుకొని ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పి.జె.కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కైలాష్ హిల్స్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట సిఐ విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఎస్.ఐ.అప్పారావు మాట్లాడుతూ... యువత సమాజిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పిజి కుటీరం ఫౌండేషన్ సభ్యుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వాసాల సాయితేజ, ముత్యపాగ శ్రీశైలం,నామా మోహన్, శ్రీకాంత్, ప్రవీణ్ రెడ్డి,దుర్గా తో పాటు ధాత రంజిత్ రెడ్డి, స్థానిక విలేకరులు వాసాల బాలరాజ్, ఎల్లంపల్లి నర్సింహులు, రాగాల ఆనంద్, జెల్ల శివ, గోపిశెట్టి అనిల్, సోమిరెడ్డి,బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్‌సర్వీస్ ఉపాధ్యక్షులుగా కొండూరుశోభన్‌బాబనియామకం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం:



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం,పేరూరు గ్రామ వాస్తవ్యులు కొండూరు శోభన్ బాబు కు తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ రాష్ట ఉపాధ్యక్షులు గా నియమితులైనారు,హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జాతీయ అధ్యక్షులు కొంపల్లి సత్యనారాయణ గుప్త చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు.పలు సేవ సంస్థల ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ రాష్ట ఉపాధ్యక్షులు గా నియముతులైనందున వారికి శుభాకాంక్షలు తెలిపారు మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంభ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్ఎస్ఎస్ బిజెపిల ఫాసిస్ట్ మతోన్మాద విధానాలను అరికట్టాలి.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్.....


ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఆర్ఎస్ఎస్ బిజెపిల ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన దేశ కార్మిక వర్గం భద్రత కోసం,మంచి వేతనం కోసం ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే మరోవైపు రైతులు ఎంఎస్పీ కోసం, గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ,రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతుంటే, ఈ పరిస్థితులలో ఆర్ఎస్ఎస్ బిజెపి, విహెచ్పి, బజరంగ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం 1773లో చనిపోయిన ఔరంగ జేబు సమాధి గొడవను రేకెత్తించి, అమాయక హిందూప్రజలను రెచ్చగొట్టి,ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయని వారు విమర్శించారు. మహారాష్ట్ర ప్రజల సమస్యలైన రైతుల ఆత్మహత్యలు ఆర్థిక ఇబ్బందులు ద్రవ్యాలబలం నిరుద్యోగం ఆహార పదార్థాల తరల పెరుగుదల మరియు అనేక ఇతర సమస్యల నుండి దృష్టిని మళ్లించడానికి సమాధిని కూల్చివేయాలని నినాదాన్ని ఇచ్చిందన్నారు. “బాబ్రీ మసీదు వద్ద చేపట్టినట్లే హిందువులు హిందువులు సమాధి వద్ద కరసేవ చేస్తారు” అనేది వారి నినాదం అని, ఈ మత విద్వేష మరియు మత విభజన వ్యవహారమును ప్రతి అసెంబ్లీ ఎన్నికల సమయంలో తీవ్రంగా సాగిస్తూ ఆర్ఎస్ఎస్,బిజెపిలు సమాజాన్ని అత్యంత విషపూరితం చేస్తూ, ఓట్లు దండుకొని,ధ్వంసం చేస్తుందని ఆయన విమర్శించారు. ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ బిజెపి భారతదేశంలోని ప్రతి మూలలో ఔరంగజేబు సమాధి పేరుతో ఒక చోట మసీదు కింద మందిర్ ఉందని మరికొన్ని చోట్ల హెూలీ పండుగ సందర్భంగా చాలా చోట్ల తమ మత ఎజెండా అమలు చేస్తుందని ఆయన విమర్శించారు . శ్రమించే ప్రజల కనీసం తక్షణ సమస్యలను కూడా పరిష్కారం చేయగలరు సమర్థత వారికి లేదని మోడీ ప్రభుత్వం అప్పటికే ఉన్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కార్మిక చట్టాలను ప్రవేశపెట్టిందని, కొత్త కార్మిక చట్టాలు కనీస వేతనాలను సకాలంలో వేతనాలు చెల్లింపును సార్వత్రిక చేస్తాయని, అవి కార్మికుల వృత్తి భద్రతకు ప్రాధాన్యత ఇస్తాయనీ మరియు ఈ సంస్కరణలు మెరుగైన పని వాతావరణం పెద్ద వాతావరణానికి చేస్తాయని మోడీ అన్నారని, కానీ నాలుగు కార్మిక కోడులను తరచి చూస్తే నరేంద్ర మోడీ మాటలుజుమ్లా తప్ప మరోటి కాదని నిర్ధారణకు రావచ్చు అని వారన్నారు. ప్రతి భారతీయుడు కి బ్యాంకు ఖాతాలో 10 లక్షలు జమ హామీ గాల్లో కలిసిపోయిందని వారు విమర్శించారు. వ్యవసాయ రంగంలో కూడా మోడీ పాలన యొక్క అనే ప్రయత్నాలు భారత వ్యవసాయాన్ని కార్పొరేట్ కర్ణ చేయడానికేనని, వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధాన చట్రం బిల్లు, మూడు వ్యవసాయ చట్టాలకు కార్బన్ కాపీయని వారు విమర్శించారు. తిరస్కరించబడిన కాంట్రాక్టు వ్యవసాయ ఆలోచన తిరిగి ప్రవేశ పెట్టడానికి మోడీ ప్రయత్నిస్తున్నారని 23 వ్యవసాయ ఉత్పత్తుల కనీసం మరియు ధర గురించి ఒక ప్రస్తావన కూడా లేదనే విషయాన్ని గమనించాలని ప్రధానమంత్రి మోడీ క్రమం తప్పకుండా ఎం ఎస్ పి థా, హాయ్ ఔర్ రహే గా అని చెబుతూనే ఉన్నారని వారు అని వారన్నారు. మార్కెట్ యార్డులు రాష్ట్ర మార్కెట్ యార్డులు గ్రామీణ హక్కులను పూర్తిగా రద్దు చేయడానికి వ్యవసాయలోని ప్రతి విభాగంలో విదేశీ దేశీ కార్పొరేట్ ఏర్పాటుకు తలుపులు బార్ల తెరవడం మాత్రమేనని వారు విమర్శించారు. మోడీ పాలన సర్వయాత్ర దాడి కార్మిక వర్గం మరియు రైతులకే పరిమితం కాలేదని విద్యపై కూడా దాడి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాలతో ఎటువంటి చర్చ లేకుండా విద్యారంగం ఫలితాల భాగస్వాములతో విస్తృత సంప్రదింపులు లేకుండా మరియు పార్లమెంటులో కూడా సమగ్ర చర్చ లేకుండా మోడీ పాలన కొత్త విద్యా విధానం 2020ని ప్రవేశపెట్టిందని మార్కెటింగ్ పాలసీలో ఎంఎస్పీ లాగానే ఇందులో కూడా లౌకికవాదం మరియు సమాఖ్య వాదం అనే పదాలు స్పష్టంగా లేవని కొత్త విద్యా విధానం రైల్వే 2020సారాంశం మతతత్వం ప్రైవేటీ కరణ మరియు కేంద్రీకరణ అని వారు విమర్శించారు. ఈ విధానం సామాజిక న్యాయానికి విరోధమని, మెజారిటీ ప్రైవేట్ విద్యాసంస్థలలో రిజర్వేషన్ విధానం లేదని హిందుత్వ రాష్ట్రాన్ని నిర్మించిన ఏకాక లక్ష్యంతో రూపొందించబడిందని వారి విమర్శించారు. అందువలన మోడీ పాలన పూర్తిగా ధ్రువీ వీకరణతో పాటు అన్ని వర్గాల ప్రజలపై ముఖ్యంగా కార్మిక వర్గం మరియు రైతులపై క్రమబద్ధంగా దాడి చేస్తుందని వారు విమర్శించారు నాలుగు కార్మిక లేబర్కోడ్ లు, వ్యవసాయ మార్కెటింగ్ బిల్లు,కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా బహుళ సమాక్యవాదం, లౌకికవాదం,ప్రజాస్వామ్య రక్షణ కోసం నవ్య ఉదార వాద ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక వర్గం రైతులు విద్యార్థులు యువత మహిళలు మేధావులు ఆదివాసీలు దళితులు, మత మరియు భాషా మైనారిటీలు అందరికీ హిందుత్వ ఆశిస్తూ హిందూత్వ ఫాసిస్ట్ శక్తులచే అణిచివేతకు దోపిడీ గురవుతున్న అన్ని వర్గాల తరగతుల ప్రజానీకం మిలిటెంట్ గా బహిరంగంగా శక్తివంతంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య జీరామయ్య ఆవుల అశోక్ కే అర్జున్ రావు బందెల వెంకయ్య ఏ వెంకన్న మలీదు నాగేశ్వరరావు బి లాజర్ తిమ్మిడి హనుమంతరావు ఎస్ కే లాల్మియా కే శ్రీనివాస్ సిహెచ్ శిరోమణి టీ ఝాన్సీ ఆవుల మంగతాయి ఎన్ ఆజాద్ పి శోభ, కుర్ర వెంకన్న, రెంటాల యాదగిరి వి వెంకటేష్ టీ లక్ష్మణ్ ఎన్వి రాకేష్ కంకణాల శ్రీనివాస్ వీర్ల వెంకట అప్పారావు త దకమళ్ళ సీతారాములు మాల్యాద్రి బి యాదగిరి రెంటాల రాందాస్ గుణగంటి వీరబాబు కూరాకుల నరసయ్య పుచ్చకాయల శ్రీనివాసరావు మోదుగు లాలమ్మ, లక్ష్మీబాయమ్మ సుజాత వినోద సత్తార్ ముళ్లగిరి రామనాధం లెనిన్ గోసుపుల్లయ్య గుడుచుట్టు మాధవరావు అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఓణీలు మరియు పంచెలు కట్టు వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం రొంపిమల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరి సత్యనారాయణ రెడ్డి కుమారుడు నాగ కృష్ణారెడ్డి పద్మావతి దంపతుల కుమారుడు కుమార్తె పంచలు ఓణీల అలంకరణ కార్యక్రమం కు హాజరై చిన్నారులను దీవించిన మధిర మార్కెట్ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు మండల మహిళా అధ్యక్షురాలు కరివేద భవాని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు ఐలూరి వుమామహేశ్వర్ రెడ్డి మాదాల రామారావు తల్లపురెడ్డి నాగిరెడ్డి జేవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సెలవుల్లో విద్యాసంస్థలు నడుపుతున్న కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

- మొద్దు నిద్రలో ఉన్న విద్యాశాఖ అధికారులు మేలుకోవాలి

-యు ఎస్.ఎఫ్. ఐ. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీడిమాండ్.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాలల కు వేసవి సెలవులు ప్రకటించిన విద్యార్థులకు మాత్రం సెలవులు ప్రకటించకుండా కార్పోరేట్,ప్రైవేట్ కళాశాల లు అయిన నారాయణ , శ్రీ చైతన్య, ఇతర ప్రైవేటు కళాశాలు నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నరాని మేడ్చల్ జిల్లా యు.ఎస్.ఎఫ్.ఐ కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ అన్నారు.కార్పోరేట్,ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం,జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని యు.ఎస్.ఎఫ్.ఐ.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జిల్లా వ్యాప్తంగా, చుట్టుపక్కల కార్పోరేట్ కళాశాలలైన నారయణ,శ్రీచైతన్య ప్రైవేట్ కళాశాలలు పూర్తి స్థాయి లో తరగతులు నిర్వహిస్తున్నారు.అదేవిధంగా పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఇంటర్ సిలబస్ తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేదు. విద్య శాఖఅధికారుల నిర్లక్ష్యం కనబడుతుంది అన్నారు. ఇప్పటికైనా మొద్దు నిద్రలో ఉన్న విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే కార్పొరేట్ కళాశాలలు ప్రైవేట్ కళాశాలలపై తగ్గిన చర్యలు తీసుకొని వాటి గుర్తింపును రద్దు చేసి వారి యాజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు లేని పక్షంలో యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ పక్షాన పెద్ద ఎత్తున విద్యాశాఖ కార్యాలయాల ముందు కళాశాలల ముందు పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.



## వైరా సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ సమతా పై చర్యలేవి?

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

వైరా నియోజకవర్గ కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ పై అనేకసార్లు అక్రమాలకు అవినీతికి పాల్పడుతుందని గ్రీవెన్స్ డే లో విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ కి ఫిర్యాదు చేసినారు గతంలో జోనల్ గేమ్ జరిగినప్పుడు ఆ డబ్బుల్లో భారీ అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. కలెక్టర్ ఉన్నత అధికారులు స్పందించి ఈ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోనగలరని పిల్లలకు న్యాయం చేస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ని మరియు సీఎం రేవంత్ రెడ్డి ని కూడా వేడుకొనుచున్నారు. ఆమె అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి కూడా ఎటువంటి చర్యలు లేవు ఈ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




## ఇందువాసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష కార్యక్రమం....

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని ప్రాథమిక కోన్నత పాఠశాల నుంచి ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (విన్నింగ్ ప్రోగ్రాం) సమగ్ర శిక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు.అనంతరం ఇందువాసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు ఆర్ట్ క్రాఫ్ట్ కుట్లు ఉల్లికలు డిజైన్స్ పిల్లలకు చూపించారు ఈ ట్వినింగ్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం మండలం లోని ప్రతి గ్రామంలో స్కూల్ వాతావరణం మౌలిక వసతులు పిల్లలు ఎవరు కూడా బడి మానకుండా 18 సంవత్సరాల వరకు పాఠశాల మరియు కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ యొక్క ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.అనంతరం మండలంలోని పలు గ్రామాలలో జిల్లా పరిషత్ పాఠశాలలు లేని ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థులు వివిధ పాఠశాలల్లో చేరాలని విద్యార్థులకు సూచించారు.ఇందువాసి పాఠశాలలోని అన్ని వసతులు, ప్రతి తరగతికి తరగతి గదిలు ఉన్నాయి ఈ కార్యక్రమంలో ఇందువాసి పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు అంతంపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## శతాధికవృద్ధురాలుమృతి

గద్వాల జిల్లా ప్రతినిధి9( ప్రజా గొంతుక )



గద్వాల జిల్లా గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామానికి చెందిన పటేల్ గంగమ్మ (110) సంవత్సరాలు శతాధిక వృద్ధురాలు మృతి ఆమె 60 ఏళ్లకే తను చాలించే ఈ రోజులలో 110 సంవత్సరాలు బతికిన గంగమ్మ ఇన్నేళ్లు ఎలా బతికిందని చర్చించుకుంటున్నారు. గంగమ్మకు ఇద్దరు మగ పిల్లలు ఆరు మంది ఆడపిల్లలు ఉన్నారు.పెద్ద కుమారుడు తిమ్మారెడ్డి పట్వారిగా పనిచేసి గతంలో మృతి చెందాడు.చిన్న కుమారుడు పటేల్ రామచంద్రారెడ్డి పట్వారి,వీఆర్వోగా పనిచేసి రిటైర్డ్ అయ్యారు.ముని మనుమరాలు,ముని మనుమండ్లను చూసింది. వృద్ధురాలు మృతి చెందడం పట్ల గ్రామస్తులు,గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు సంతాపం తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే శ్రీ.దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 09 ఏప్రిల్ 2025.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం తో అమీనాబాద్ గ్రామంలో పండుగ వాతావరణం. బిఆర్ఎస్ పదేళ్ల దుర్మార్గ పాలన లో గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని గత ప్రభుత్వంపై మండిపడ్డ గ్రామ ప్రజలు. ఇచ్చిన మాట మేరకు ఇండ్లు ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి,గౌరవ ముఖ్యమంత్రి గారికి,స్థానిక ఎమ్మెల్యే గారికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,భూమి ఉన్న రైతులకు రైతు భరోసా,భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12000/- రూపాయలు అందిస్తున్నామని అన్నారు, గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఏ ఒక్క గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు, అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మాయమాటలు చెప్పి రెండుసార్లు ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడు ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు









## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం- గట్టు మండలం- ముచ్చోని పల్లి - ఇందువాసి - గొర్లఖాన్ దొడ్డి - రాయపురం - ఆలూర్ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలుతెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కుర్వ నల్ల హనుమంతు, మాజీ జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ జంబూ రామన్ గౌడ, పెద్దపల్లి అజయ్, ఆలూర్ రామ య్య,నర్సన్న గౌడ్, ఊరుకుందు, మాజీ సర్పంచ్ తిమప్ప, ప్రవీణ్, సిద్దు, కురుమన్న, మన్నాపురం మహబూబ్, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి,యుగంధర్ గౌడు, కొండయ్య, టీచర్ పంతులు, ఎమ్మార్ఎఫ్ వెంకటేష్, ప్రీతం,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకనిపించేందుకే కవిత దీక్ష

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

తీహార్ జైలు నుంచి వచ్చిన తర్వాత జనంలో కనిపించేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాపత్రయ పడుతున్నారని, అందుకే జ్యోతి బాపూలే పేరుపై దీక్ష చేశారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఆరోపించారు.బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేసీఆర్ కట్టిన ప్రగతి భవన్ కంచెను కూల్చి, దానికి జ్యోతిబాపూలే పేరు పెట్టిందే కాంగ్రెస్ అని గుర్తు చేశారు. "ప్రతిపక్ష హోదాలో ఉన్న మీ నాయన బయటకు రారు.మీరు బయటుండి ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు"అని కవితపై ఫైర్ అయ్యారు. కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ పోరులో కవిత వెనుకబడిపోయారని, అందుకే అసెంబ్లీలో పూలే విగ్రహం పెట్టాలంటూ దీక్షలు చేస్తున్నారని ఆరోపించారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు పూలే విగ్రహం గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.కిషన్ రెడ్డిని ఇరికించిన కేటీఆర్హెచ్‌సీయూ భూములపై కేటీఆర్ పెట్టిన ఫొటోలను నమ్మి స్వయంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డంగా బుక్కయ్యారని, చివరకు ఆయన తన ఖాతా నుంచి ఆ ఫొటోలను తొలగించేశారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ విమర్శించారు. తప్పుడు ప్రచారాలతో కేంద్ర మంత్రిని ఇరికించిన ఘనత కేటీఆర్ దేనని ఎద్దేవా చేశారు. ఏఐతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసిండని కేటీఆర్ పై మండిపడ్డారు. కేటీఆర్,రేవంత్ రెడ్డి ఒకటేనని బండి సంజయ్ చేసిన విమర్శలను ఆయన ఖండించారు.




## పలు వివాహవేడుకలలోపాల్గొన్న.

- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ నందు రవీంద్ర సుమిత్ర ఇటిక్యాల మండలం వావిలాల గ్రామంలో యు.రాజశేఖర్ సహస్ర ల వివాహ వేడుకల్లో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి షేక్షావలీ ఆచారి, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోను పాడు శ్రీనివాస్ గౌడ్,అరగిద్ద బాలకృష్ణ నాయుడు,పాతపాలెం ఆనంద్ గౌడ్,ఉప్పరి అశోక్,శివ,సత్యం, బింగిదొడ్డి వెంకటేష్, ఓబులోనిపల్లి పరుశరాముడులు తదితరులు ఉన్నారు.




ప్రజా గొంతుక
గురువారం10 ఏప్రిల్ 2025

# ధాన్యం కొనుగోలు విషయంలో పొరపాట్లు లేకుండా నిర్వహించాలని...

జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్ అధికారులను ఆదేశించారు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా,పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు వరి ధాన్యం కొనుగోలు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-2025 యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీ గా,సజావుగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్యాడీ క్లీనర్లు,తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు,అవసరమైన గన్ని సంచులు,టార్పాలిన్ కవర్లు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు,ఓ.ఆర్.ఎస్ పాకెట్లతో ఏర్పాటు చేయాలన్నారు.తేమ శాతం నిబంధనల కంటే తక్కువగా వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి, ఆలస్యం చేయకుండా కేంద్రాల్లో నిల్వగా ఉంచే పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని,ప్రతి దశలో ఫిజికల్ వివరాలు,ఆన్‌లైన్ డేటా ఒకేలా ఉండేలా చూసుకోవాలని, నివేదికలు పూర్తిగా సరైనవిగా, స్పష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు,తాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ కలిపి రూ.2820 చెల్లింపును స్పష్టంగా చూపించేలా చార్ట్‌ను రూపొందించి ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రదర్శించాల్సిందిగా అధికారులకు సూచించారు ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడంతో పాటు, ప్రాసెస్ చేసిన సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తోందని తెలిపారు.అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి,పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చెక్ పోస్టుల వద్ద వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా విధుల్లో హాజరవ్వాలని ఆదేశించారు.తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గతంలో పొరపాట్లు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే ముందుగానే అదనపు కలెక్టర్లకు తెలియజేయాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను లక్ష్యానుసారం సాఫీగా కొనసాగించాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు,కేంద్రాల నిర్వాహకులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు,కేంద్రం నిర్వాహకులు,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.



# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో ఒక విధమైన విధానం ప్రకారం ఆపదలో ఉన్న సీఎంఆర్‌ఎఫ్ సహాయం అందేదని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఈ చెక్కులు ఏ విధంగా, ఏ నిష్పత్తిలో అందుతాయన్న విషయం అంతుబాటులో లేదన్నారు. అప్పట్లో ఎంత అమౌంట్ వస్తుండేది, ఇప్పుడేం వస్తుందో ప్రజలు గమనించాలన్నారు.ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, ఇప్పటికైనా స్పష్టమైన ప్రణాళికతో, సరైన విధానంతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేయాలని సూచించారు. ప్రజల అవసరాలకు తగిన రీతిలో, సమర్థవంతమైన విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

పాతర్ల యాదమ్మ యాదయ్య ముదిరాజ్. ఏకైక పుత్రిక నవనీత పెద్దపులి నాగారం గ్రామంలో కళ్యాణ మహోత్సవ వేడుక
పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన... పాతర్ల యాదమ్మ యాదయ్య ముదిరాజ్ ల ఏకైక పుత్రిక కళ్యాణ మహోత్సవ వేడుకకు... గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు. అలాగే ఇతర గ్రామాల నుండి పెద్ద ఎత్తున రావడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో..... బండారి లింగం ముదిరాజ్, పల్నాటి యాదయ్య మాజీ ఉపసర్పంచ్, పల్నాటి అశోక్ మాజీ వార్డు సభ్యులు, కొత్తపల్లి సిద్దులు మాజీ వార్డు సభ్యులు, బూర్గుల నవీన్ కుమార్, కుండే వెంకటేష్, కుండే కుమార్, చాపల నవీన్, చాపల ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, భాగం కృష్ణ, అమీర్పేట రాములు, రాసుల అంజయ్య, యాదయ్య, కుండే యాదయ్య, అమీర్పేట లక్ష్మణ్, అమీర్పేట రాజు, కుర్ర రాజు మాజీ వార్డు సభ్యులు, దాస వెంకటయ్య, కోళ్ల శీను, ఆయిలా యాదయ్య గౌడ్, ఏశమని మల్లేష్, ఏశమని కుమార్, ఈశ్వర్ రెడ్డి, బైకన్ రామయ్య, పోగుల మల్లేష్, పల్నాటి శీను, బూర్గుల నాగేష్, గ్రామ పెద్దలు యువకులు మహిళలు యొక్క కళ్యాణ మహోత్సవ వేడుకలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

తమిళ్ సై సౌద రరాజన్ తండ్రి, తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,
ఆయనగొప్ప సాహితీవేత్త,-శ్రీ కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) గారి మరణం పట్ల,
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( ప్రజా గొంతుక ):



తమిళనాడు రాష్ట్రంలో ఆమహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు.కుమారి అనంతన్ గారు నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై ప్రజలకు ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళిసై గారికి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి గారు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

# మునుగోడు ఎమ్మెల్యే ప్రాధాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశం మేరకు ఐ.కె.పి కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేశారు యరగండ్లపల్లీ లో.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):





మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలం యరగండ్లపల్లీ గ్రామంలో రైతులు పండించిన దాన్యాలను ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్ ను మర్రిగూడ మండల తహసిల్దార్ బక్క శ్రీనివాస్ ,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ ,మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ,మాల్ మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్ ,(ఏ ఈ ఓ) శ్రీలత ,ఏ.పీ.ఎం వెంకటేశులు ఐ.కె.పి సెంటర్ ను,బుధవారం ప్రారంభించారు. వీరు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులు పండించిన పంటను దళారులకు ఆశ్రయించి మోసపోవద్దని కోరారు .ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తాలూ, మట్టి, పేల్లలు లేకుండా వడ్లను ఆరబెట్టి కేంద్రానికి తీసుకొచ్చి ఏ గ్రేడ్ రకం 2320 రూ:లు మద్దతు ధర పొందాలని సూచించారు .అదేవిధంగా రైతులు క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ అందిస్తామని తెలిపారు. రైతులు కేంద్రానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం ,భూమి పాసుపుస్తకం ,ఒకే రైతు వి కేంద్రానికి సమర్పించగలరు .అదేవిధంగా రైతులు తమ ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తప్పకుండా లింక్ చేసుకొని ఉండాలి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి ,మేతరి యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వా అనిల్ రెడ్డి, పిఏఈసీఎస్ డైరెక్టర్ కొండల్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, ఉర్దయ ,వెన్నమల్ల నరసింహ, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలయ్య ,గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్ ,పి బిక్షమాచారి ,మేత శంకర్ ,ఏం .నవీన్ , ఎం.ప్రశాంత్ , సీత యాదయ్య, రాములు,శ్రవణ్ కుమార్, డి సత్తయ్య ,రమ్య ,శోభ, శ్రీశైలం సి.సి.నరేందర్ రెడ్డి,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు గొల్లూరి రాజు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం లోని చిన్న తుప్ర గ్రామంలో జై భాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి మాట్లాడుతూ... మనందరం కలిసి భారత రాజ్యాంగాన్ని మహనీయుల గౌరవాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు భారతదేశంలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా మహాత్మా గాంధీ నేతృత్వంలో జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ గాంధీ 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి దండి వద్ద ఉప్పు తయారు చేసారు...భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన అధ్యాయమైన చారిత్రాత్మక దండి మార్చ్‌లో పాల్గొన్న వారందరికీ నివాళులర్పిస్తున్నాము. మహాత్మా గాంధీ నేతృత్వంలో జరిగిన ఈ మార్చ్ స్వావలంబన, స్వాతంత్ర్యం కోసం దేశవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని రగిలించరు అని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ అనిత హరినాద్ రెడ్డి మరియు చిన్నతుపుర గ్రామ శాఖ అధ్యక్షులు హాతిల్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ రమేష్ జనరల్ సెక్రెటరీ రవి మరియు సతీష్ నరసింహ రఘుపతి జంగయ్య వెంకటయ్య మార్కెట్ కమిటీ వైస్ సిహెచ్. యాదయ్య సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య అలయ్ కుమార్ రాష్ట్ర నాయకులు నరసింహ హరినాథ్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ నరసింహ గౌడ్ అంజయ్య గౌడ్ లాజర్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు గంగాపురం అశోక్ రాజు మనసంపల్లి శ్రీశైలం దుబ్బచర్ల పాపయ్య బొల్లు కుమార్ బాలరాజు ఎర్ర రాజేందర్ ఐఎన్టియుసి అధ్యక్షులు శివ ఎస్టి అధ్యక్షులు రాజు ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలరాజు సోషల్ మీడియా నియోజకవర్గం అధ్యక్షులు తొంట చంద్రమోహన్ గారు మహేశ్వరం సోషల్ మీడియా నవీన్ గారు యూత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి కులం మతం ఉండవు...కెఎల్ఆర్

జైబాపు జైభీమ్ జైసంవిధాన్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మన చరిత్ర, రాజ్యాంగాన్ని మార్చే కుట్ర: కాంగ్రెస్ నేతలుభారత అత్యున్నత రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి – కే ఎల్ ఆర్ ఆదేశాల మేరకు కందుకూరు మండలం కొత్తగూడ, జైతారం, పులిమామిడి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణానాయక్, బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, వెంకటేష్ గౌడ్, రాణాప్రతాప్ రెడ్డి, డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్, సురేందర్, సులేమాన్ పాల్గొన్నారు.మహేశ్వరం మండలం చిన్నతూర్పు, పెద్దమ్మతండా, నల్లచెరువుతండా,మాణిక్యమ్మగూడ గ్రామాల్లో జరిగిన జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమాల్లో జిల్లా మాజీ చైర్మన్ తీగల అనితారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చాకలి యాదయ్య, డైరెక్టర్లు అల్లె భిక్షపతి, ఆలయ చైర్మన్ అల్లె కుమార్, ఆవుల యాదయ్య, నందిగామ నరసింహ, విఠల్ నాయక్, పాలెపల్లి శ్రీనివాస్, మంత్రి అంజయ్య పాల్గొన్నారు.

# జ్యోతి రావుపూలేజయంతినిజయప్రదంచెయ్యండి.

కరపత్రాలను విడుదల చేసిన బిఎస్పీ ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం జల్లడ బండ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న అన్నారు. ఈ మేరకు బుధవారం మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని పార్టీ ధరూర్ మండల పరిధిలోని జిల్లాడ బండా గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ...దేశంలో విద్యాభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో హంటర్ కమిషన్ సంప్రదించి విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహాపురుషుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందనివిద్య ద్వారానే కుల నిర్మూలన జరుగుతుందని భావించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజల కొరకు విద్యను నేర్పించాల్సిన అవసరం ఉందని భావించి.. చిన్నతనంలోనే సావిత్రిబాయి పూలేని వివాహమాడి ఉపాధ్యాయు రాలుగా తయారు చేసిన ఘనత కేవలం పూలే కి చెందుతుందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు విద్య వ్యాప్తికై అహర్నిశలు కృషి చేశారనిఈసందర్భంగా వారి సేవలను కొనియాడారు.

# గావ్ బస్తీ చలో అభియాన్

ప్రజా గొంతుక /మల్యాల



భారతీయ జనతా పార్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్యాల మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ. గారు మాట్లాడుతూ దేశం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని. దేశంలో 370 ఆర్టికల్ రద్దు చేసి దేశంలో మచ్చలే నాయకుడిగా ఎలాంటి అవినీతి లేకుండా పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ వైపు రాబోవు రోజుల్లో తెలంగాణ ప్రజలు చూస్తున్నారు అన్నారు. ప్రతి ఊరిలో ప్రతి వాడలో ప్రతి తండాలో 10 11 12 తేదీల్లో బూత్ అధ్యక్షులు ఆపైస్తాయి బిజెపి పదాధికారులు ప్రజాప్రతినిధులు జిల్లా స్థాయి నాయకులందరూ. నాయకులు కార్యకర్తలు పాల్గొనాలి సూచించారు. కార్యక్రమంలో భాగంగా బిజెపి కార్యకర్తలకు హెల్మెట్లు పంపిణీ చేశారు. "గావ్ బ స్తీ చలో అభియాన్లి బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధిలను ప్రతి గల్లీలో ప్రతి ఇంటి లోపలికి తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించడం జరిగింది అలాగే ఎస్సీ వాడలలో గడపగడపకు భారతీయ జనతా పార్టీ గురించి వివరించి బిజెపిలో చేర్చుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పొన్నం సాయికుమార్ గౌడ్. మాజీ మండల అధ్యక్షుడు నేర్ల శ్రావణ్. బొట్ల ప్రసాద్. మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్. ముదుగంటి అనిత. రాజిరెడ్డి. కో కన్వీనర్లు నులుగో%శీ%డ సురేష్. కొక్కెర మల్లేశం యాదవ్. కటకం లత. రమ. కిల్లేటి రమేష్. కోన శ్రీనివాస్. రాచర్ల రామన్న. బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యు. రామకృష్ణ అనిత వివాహ వేడుకలకు హాజరైన...

మాజీ జడ్పీ చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరితమ్మ.
గద్వాల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( ప్రజా దర్బార్):

గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని సద్దలోని పల్లి గ్రామంలో నేడు స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు యు.రామకృష్ణ అనితల నూతన వివాహ జంటకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు యు.గోపాల్, జిల్లా నాయకుడు పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, సద్దలో నీ పల్లి గ్రామ యువజన నాయకుడు పోతుల మురళి, ఎలుక హరికృష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నాయకుడు కేఎన్ మూర్తి కి నివాళులు

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల వంశీ రబ్బర్ కంపెనీ కార్మిక నాయకుడు కేఎన్ మూర్తి వంశి రబ్బర్ లో కార్మికునిగా 1996 సంవత్సరంలో చేరి అక్కడి కార్మికుల సమస్యల సాధనకై పోరాడి కార్మిక సంఘ నిర్మాణానికి ఎంతో కృషి చేశారని మూర్తి కి భార్య ఇద్దరు కూతుర్లు. మూర్తి గత కొద్ది కాలంగా అనారోగ్యంతో ఈరోజు మరణించడం జరిగింది ఇతని భౌతిక కాయంపై సిఐటియు జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా సి పి ఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్.మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్.సంత గళ్ళ సతీష్ గౌడ్.నాయకులు బండారు నరసింహ.భాండ్లపల్లి స్వామి. తూర్పునూరి మల్లేష్.ఎం యుగంధర్ రెడ్డి.బి మల్లేశం. కొత్త సత్తయ్య. బత్తుల రమేష్. ఎ వెంకటేశ్వర్లు.గోపాల్ రావు. బాతరాజు గణేష్.బోరం కృష్ణారెడ్డి.అమ్మనగంటి శంకర్. కలకుంట్ల శివ.తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

# మండల బీజేపీ క్రియాశీల కార్యకర్తల సమావేశం

కేంద్ర పార్టీ ఇచ్చిన కార్యమాలు ప్రతి పోలింగ్ బూత్ లో విజయవంతం చేయాలి కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



కుల్కచర్ల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కర్ణం ప్రహ్లాద్ రావు,జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయి.ప్రతి ఓటు బీజేపీకి కమలం గుర్తుకు ఓట్లు వేసే విదంగా బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు ప్రజల్లో ఉండి పార్టీ కార్యక్రమలు నిర్వహించాలని అన్నారు.ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం,ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాల కార్యక్రమాలు ప్రతి బూత్ లొ నిర్వహించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 వాగ్దానాల మోసాలను ప్రజలకు వివరించాలని అన్నారు.ప్రతి గ్రామంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి సర్పంచ్ వరకు,ఎంపిటిసి నుండి ఎంపీపీ జడ్పిటిసి వరకు మన ప్రాతినిత్యం ఉండేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్,దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్,జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్ రాంరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అంజిలయ్య,బిజెపి సీనియర్ నాయకులు ప్యాట శంకర్,మోహన్ రెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,జిల్లా కౌన్సిల్ మెంబర్ జెమినీ సూర్యకాంత్,మోనాచారి,బోయిని భీమయ్య,భిచ్చయ్య,వెంకట్ రెడ్డి,నీరటి కర్ణయ్య,వివిధ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లారు.మచ్చా వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ సమస్యలపై ప్రకటన చేస్తారని ఎదురు చూసిన పట్టణ ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లారని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భద్రాద్రి అభివృద్ధి పై గత ప్రభుత్వం చూపిన వివక్షతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందని, భద్రాద్రి అభివృద్ధి పై ముఖ్యమంత్రి నోరు విప్పకపోవటం దుర్మార్గమని అన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చే ఆనవాయితీని కొనసాగించిన ముఖ్యమంత్రి ని స్వాగతిస్తున్నామని, సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తూ ఓ గిరిజన కుటుంబంలో భోజనం చేయడాని అభినందిస్తున్నామని మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. అదే సందర్భంలో గత ముఖ్యమంత్రిలానే భద్రాచలం అభివృద్ధి పట్ల ఎటువంటి ప్రకటన చేయకుండా వివక్షతను ప్రదర్శించడం సరైనది కాదని అన్నారు. భద్రాచలం పట్టణ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లలేని అసమర్ధ ప్రజాప్రతినిధులు ఉండడం ప్రజల దౌర్భాగ్యం అని అన్నారు. శ్రీరామనవమికి వారం రోజులు ముందుగానే సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ సమస్యలపై ఆందోళనలు, నిరాహార దీక్షలు నిర్వహించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రభుత్వం, పోలీసులు అక్రమ అరెస్టులు చేసి అడ్డుకోవడం అప్రజా స్వామికమైన చర్య అని అన్నారుపోలవరం బ్యాక్ వాటర్ తో గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత పరిష్కారం చూపకుండా బిజెపి ప్రభుత్వం మోసం చేసింది. దక్షిణ అయోధ్య గా పేరుగాంచిన భద్రాచలం ప్రాంతాన్ని కావాలనే ప్రభుత్వాలు పట్టించుకుకోటం లేదని విమర్శించ్చారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ప్రకటన చేస్తారని ఎదురుచూసిన ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లారని అన్నారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భద్రాచలం పట్ల కక్షపూరిత ధోరణిని ప్రదర్శిస్తుందని పోలవరం ముంపు సమస్యతో పాటు ఐదు పంచాయతీల సమస్యపై ముఖ్యమంత్రి బాధ్యత తీసుకొని కేంద్రం వద్దకు అఖిలపక్షంను తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రామాలయం అభివృద్ధితో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా న్యాయ కళాశాల తో పాటు స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యవర్గ సభ్యులు పి.సంతోష్ కుమార్,డి సీతాలక్ష్మి లు పాల్గొన్నారు

# సి.ఐ సైదాకు భద్రాచల ప్రసాదం అందజేసినరామకోటి రామరాజు

-రామకోటి రామరాజు సేవలు అభినందనీయం సి.ఐ సైదా



భద్రాచలం దేవస్థాన సీతారాముల కళ్యాణ ప్రసాదం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారు బుధవారం నాడు గజ్వేల్ సి.ఐ సైదా కు ఇతర పోలీస్ శాఖ వారికి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ సైదా మాట్లాడుతూ భద్రాచలం సీతారాముల కళ్యానానికి మా చేతుల మీదుగా గోటి తలంబ్రాలు భక్తితో ఒలిచి అందించామని, ఆ భద్రాచల రాముని ప్రసాదం పొందడం సంతోషంగా ఉందన్నారు. రామకోటి రామరాజు చేస్తున్న భక్తి సేవకు అభినందనలు తెలిపారు.

# పాఠశాలలో చిన్నారి సహస్ర పుట్టినరోజు వేడుకలు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ తన కూతురు సహస్ర పుట్టినరోజు సందర్భంగా కేవీఎం పాఠశాల ఇంచార్జ్ మిషన్ అశోక్,ఉపాధ్యాయులు భవాని,మాదవి,జ్యోతి,పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో 3వ,తరగతి విద్యార్థులకు పెన్నులు,చాక్లెట్స్,స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోత్కూర్ వెంకటేష్ మాట్లాడుతూ..సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అవలంబించుకోవాలని అన్నారు. సేవా అనేది భగవంతుడే ఒక మనిషిని మేలుకొలిపి మానవ రూపంలో వచ్చి సేవ చేయడమే నిజమైన ప్రతిరూపం అన్నారు. మనలో మనం ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయ పడడంలో ఎంతో సంతోషం ఉంటుందని తెలియజేయడం జరిగింది. తోటి విద్యార్థులతో పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పాఠశాల యాజమాన్యంకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

# .పలు వివాహ,నూతన గృహ ప్రవేశ, బర్త్ డే వేడుకలలో పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలో పలు కార్యక్రమాలలో దరూర్ మండలం మార్లబీడు బూరెడ్డిపల్లి,వామన్ పల్లి కేటి దొడ్డి మండలం, ఉమ్మిత్యాల - ముసల్ దొడ్డి, గద్వాల మండలం వెంకంపేట గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట పిఎసిఎస్ ఛైర్మెన్ సుభాన్, మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు శ్రీరాములు, సత్యన్న, కురుమన్న, మన్నాపురం మహబూబ్, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి,తెలుగు తాయప్ప, గోకారప్ప, వామన్ పల్లి గోవిందు, తిరుమల్ రెడ్డి ఎంఆర్ఎఫ్ వెంకటేష్, ప్రీతం,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేటి నుంచి సజావుగా ప్రారంభమైన సమ్మేటీవ్ అసెస్మెంట్ పరీక్షలు డిఇఓ రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :



బుధవారం నుంచి నాగర్ కర్నూల్ జిల్లాలో 1వ తరగతి నుండి 9వ తరగతుల విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్-2 (ఎస్.ఎ -2) పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం వెల్దండ మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దాపూర్, తుంకి బండ తండా ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాలల్లో నిర్వహిస్తున్న సమ్మేటీవ్ అసెస్మెంట్ ఎస్ ఏ 2 పరీక్షలను డీఈవో పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు గాలి వెలుతురు పుష్కలంగా ఉండేలా గదుల్లోనే ఏర్పాటు చేయాలని డిఇఓ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను డిఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి నుంచి తొమ్మిది తరగతి విద్యార్థులకు సమ్మెటివ్ 2 (ఎస్ఏ-2) పరీక్షలు నేటి నుంచి 17 వరకు పరీక్షలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. పరీక్షల అనంతరం జవాబుపత్రాలను కూడా వెంటనే మూల్యాంకనం చేసి, ఏప్రిల్ 23న ఫలితాలు వెల్లడించాలని, అనంతరం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి, ప్రోగ్రెస్ కార్డులు అందించాలని డిఇఓ రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 1100 వివిధ మాధ్యమాల పాఠశాలల్లో 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు సుమారుగా 1 లక్షకు పైగా విద్యార్థులు నేటి నుంచి ప్రారంభమైన ఎస్ఏ 2 పరీక్షల్లో హాజరు అవుతున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 11:30 గంటల వరకు 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు, ఉదయం 9 గంటల నుండి 11:45 8వ తరగతి వరకు, అదేవిధంగా ఉదయం 9 గంటల నుండి 12 00 గంటల వరకు 9వ తరగతి విద్యార్థులకు సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలను సమర్థవంతంగా నిర్వర్తించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సూచించారు. డిఇఓ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,వెల్దండ మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ ఉన్నారు.

# వర్షాలతో నష్ట పోయిన రైతులకు నష్టపరిహారంప్రభుత్వంచెల్లించాలి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులకు చాలా పంట నష్టం జరిగిందని వెంటనే ప్రభుత్వం అధికారుల ద్వార పంట నష్టం అంచనా వేసి పరిహారం రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అలా చేయకుంటే ప్రజలందరినీ చేరదీసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య,మోతే పద్మ నాభ రెడ్డి,మోటూరి రవి,కోడారి రవి,కట్ల సుదర్శన్ రెడ్డి,తాల్లపెల్లి రాం ప్రసాద్,బీరం మదవరెడ్డి,వళ్ళల కర్ణకార్,అల్లి రవి,పెండ్యాల మునేందర్,పెండ్యాల బిక్షపతి,బుస రాజు,చుండు ప్రశాంత్,చేరాల గోవర్ధన్,చాంద్ పాషా,జాఫర్,నూనె కుమారస్వామి,రాజీ రెడ్డి,బుక్య వీరన్న,జినుకల విజేందర్ తదితరులు ఉన్నారు.

# వడగండ్ల వర్షంతో తడిసి పంటలను , ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

సిపిఎం పార్టీ మండల నాయకులు జన్ను రమేష్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



చెన్నారావుపేట మండల కేంద్రంలో మొక్కజొన్న పంటలను సందర్శించడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ మాట్లాడుతూ రాత్రి కురిసిన వడగళ్ల వర్షంతో మొక్కజొన్న, మిర్చి ,వరి, పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని అన్నారు తడిచిన మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఆరుగాలం కష్టించి పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేతి కచేలోపే వడగండ్ల వర్షంతో మొక్కజొన్న పంట తడిసి ముద్దయిందని అన్నారు మొక్కజొన్న పంటలకి 3000 ప్రకటించాలని మిర్చి రైతులకు 30 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని అన్నారు వీటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారికి పరదాలు , కోల్డ్ స్టోరేజీలు పంటలను ఆరబెట్టుకోవడానికి సరైన కల్లాలు లేక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు , దెబ్బతిన్న పంటలపై మండల అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సాంబయ్య, రాజు , స్వరూప, లక్ష్మి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి. - కీలుకాని లక్ష్మణ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్,మండల కమిటీ సభ్యులు, కామ్రేడ్ బి సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం షాపూర్ రైతుబజార్ నుండి శుభం హొటల్ వరకు నిరసన ర్యాలీ అనంతరం షాపూర్ ప్రధాన రోడ్ పై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ: 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర రూ:876 నుండి రూ: 905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ భారం మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈ దేవదానం డి కరుణాకర్, రావుల స్వాతి , ఎస్ కే కలీల్, జి వెంకన్న, భాష దుర్గ నాయక్, యాదవరెడ్డి, నర్సింహులు, గోపి, సాదులు , తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఏప్రిల్ 09:



చిన్నంబావి మండలం లోని పెద్ద దగడ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మార్చి 8 నుండి మార్చి 22 వరకు ప్రతి సంవత్సరం 15 రోజులపాటు పోసిన కూడా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా బేగం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు 1000 రోజుల పాటు ప్రాముఖ్యత ఇవ్వాలని,2 సంవత్సరాల పిల్లల ఎదుగుదల గురించి, తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా తల్లిపాలతో పాటు పోషకాలు గల ఆహారం ఇవ్వాలని, బిడ్డ మెదడు ఎదుగుదల మొదటి 2 సంవత్సరాల లోపు వేగంగా జరుగుతుంటదని, ఒకవేళ నిర్లక్ష్యం వహిస్తే బిడ్డ ఎదుగుదల కుంటుపడుతుందని వివరించడం జరిగింది. తీవ్ర లోప పోషణ పిల్లల తల్లులకు వివరించడం జరిగిందనీ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, ఉష, గర్భవతులు ,బాలింతలు, ఆశ కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# చర్ల మండల కేంద్రంలో బిజెపి క్రియాశీల సభ్యుల సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భారతీయ జనతా పార్టీ చర్ల మండల కార్యాలయం నందు మండల అధ్యక్షులు నూప రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా భద్రాద్రి జిల్లా జనరల్ సెక్రటరీ పసుమర్తి సతీష్ హాజరై మాట్లాడుతూ 10.11.12 తేదీన చలోగావ్ అభియాన్ బస్తి చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలి. ఈ తేదీలలో గ్రామాలలో మండల క్రియాశీల సభ్యులు తప్పకుండా పర్యటించాలని కోరారు. అనంతరం14 తారీఖున చర్ల మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా అధ్యక్షులు ఇర్ప సుబ్బారావు సీనియర్ నాయకులు శ్రీనివాస చారి బంధా మధు బత్తుల వెంకటేశ్వర్లు, విశ్వనాధం,ముత్తారపు రత్తయ్య.మల్లెల ప్రశాంత్ గోపాల సాయి కుప్ప మాధవరావు కూరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి  తక్కల్లపల్లి రవీందర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



అయోధ్యనగర్ అశోక్ నగర్ గ్రామాలలో జాల్ బంద%శీ% మరియు సంగె%శీ%శివార్లలో రాత్రి కురిసిన వడగళ్ల వాన రాళ్ల వర్షం వరి పొలాలు మరియు మొక్కజొన్నకు తీవ్రమైన నష్టం జరిగింది స్థానిక పార్టీ నాయకుల ద్వారా సమాచారాన్ని అందుకొని వేకువ జామునే వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి నియోజకవర్గ కన్వీనర్ మాజీ ఎంపీపీ శ్రీ తక్కల్లపల్లి రవీందర్ రావు గారి ఆధ్వర్యంలో పార్టీ బృందం రైతులు పంట పొలాలను పరిశీలించిన  సందర్భంలో రైతులు కన్నీటితో విలపించారు మహిళలు రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట నోటికందే దశలో వడగండ్ల పాలవడం మాకు అపార నష్టం కలిగిందని మీరే మాకు దిక్కు అంటూ బాదాప్త హృదయంతో వేడుకున్న వారిని ఓదార్చి వ్యవసాయ శాఖ అధికారులతో  మాట్లా%శీ%డి పంట నష్ట పరిహారం అందించడం కోసం స్థానిక శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి గారి  దృష్టికి రైతుల సమక్షంలో ఫోను ద్వారా సమాచారం అందించి తక్షణం వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి అంచనాలు రూపొందించి తీసుకెళ్లి తగిన నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరనైనది. మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ ను తక్షణం పంటచేన్లను %ూవశీ% ల ద్వారా సందర్శించాలని సూచించనైనది. ఇట్టి కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లి శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీ గుండ్ల యాకన్న గారు మాజీ వార్డ్ మెంబర్ పోనుగోటి ప్రవీణ్ రావు గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ముసుకు మోహన్ రెడ్డి సీనియర్ నాయకులు ఇరుకు ప్రభాకర్ రావు అశోక్ నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుస మునీందర్ బొంపెల్లి అనిల్ జాడి వెంకటేష్ గొనె రాజి రెడ్డి గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సబ్సిడీ యంత్ర పరికరాల  అక్రమాలపై విచారణ చేపట్టాలి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట పట్టణంలోని( సిరి అగ్రోస్ ) ఇంజనీరింగ్, పాషా ఇంజనీరింగ్, మరియు మహేంద్ర జాండిర్ ట్రాక్టర్ షోరూమ్ లలో ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సబ్సిడీ యంత్ర పరికరాల విషయంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించుట గురించి ఈరోజు తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట లోని ఆర్డిఓ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్లపైడి ఈ క్రింది విధముగా మాట్లాడటం జరిగింది. నర్సంపేటలో గత కొన్ని నెలల నుండి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాలను నర్సంపేట నియోజకవర్గం మన డివిజన్ కు సుమారుగా 75 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగినది. ఇట్టి యంత్ర పరికరాలు అయిన ట్రాక్టర్స్, కల్టివేటర్స్,గడ్డి చుట్టే  యంత్రాలు,పవర్ ప్లే పంప్స్, నాగళ్ళు, తదితర అనేక రకాల పరికరాలను రైతులకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తున్నవి. ఇట్టి పరికరాలను యంత్రాలను పంపిణీ చేయుటకు నర్సంపేట పట్టణంలోని సిరి అగ్రోస్ ఇంజనీరింగ్ వర్క్,పాషా ఇంజనీరింగ్ వర్క్, మహేంద్ర ట్రాక్టర్ షోరూం, జాండిర్ ట్రాక్టర్ షోరూమ్ యజమాన్యులు వ్యవసాయ శాఖ అధికారులతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. కానీ పై యజమాన్యులు రైతులకు అందించే వ్యవసాయ పరికరాలలో కనీసం నాణ్యతలేని పరికరాలను తీసుకువస్తూ రైతులకు అంటగడుతున్నారు. అలాగే కొందరు యాజమాన్యాలు  రైతులకు సంబంధించిన డాక్యుమెంట్స్ తయారు చేసి యంత్ర పరికరాలను రైతులకు ఇచ్చినట్లు చూపిస్తూ కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు చేస్తున్నారు దీనికి వ్యవసాయ శాఖ అధికారులుకూడ వంత పాడుతున్నందున వీరి అవినీతి అక్రమాలకు  అడ్డులేకుండా పోతున్నది. కావున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సిరి అగ్రోస్  ఇండస్ట్రీస్ ఇంజనీరింగ్, పాషా ఇంజనీరింగ్, మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్, జాండిర్ ట్రాక్టర్ షోరూమ్ లపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు బొర్ర ఆనంద్, భూమా అశోక్, శివరాత్రి కుమార్,ఎలకంటి చిన్న కుమారస్వామి,  తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగాఎన్ ఎస్ యు ఐ 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో  నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ ఆధ్వర్యంలో 55 వ ఎన్ ఎస్ యు ఐఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు జయ్యరపు అఖిల్  ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేయడం జరిగిందిఅనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్దులకు మరియు రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, నల్లబెల్లి అధ్యక్షులు మంద శివ , బిట్స్ కళాశాల అధ్యక్షులు ఇమ్మడి రంజిత్ కుమార్, బిట్టు , వెంకటేష్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.




# ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ఎన్ ఎస్ యు ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి భీమనపల్లి శివ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎన్ఎస్ యు ఐ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారికి బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ మరియు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోయ నవీన్ నాయకులు పోతగోని శివ ఎర్ర శ్రీధర్ బోయ శివ బోయ ప్రకాష్ మరియు యువజన నాయకులు బోయరాజు తదితరులు పాల్గొన్నారు.



# అనుభవజ్ఞులైన అధ్యాపకులకు ఆహ్వానం

ఘట్‌కేసర్ మహిళా డిగ్రీ కళాశాలలో లిసివిల్స్‌పై శిక్షణ మేడిపల్లి మండలం
8 ఏప్రిల్ 2025 హైదరాబాద్,( ప్రజా గొంతుక ప్రతినిధి:)

ఘట్‌కేసర్‌లోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలల సముదాయంలో సివిల్స్‌తోపాటు ఆర్‌ఆర్‌బీ, సీడీఎస్ తదితర పోటీ పరీక్షలపై విద్యార్థినులకు శిక్షణ ఇవ్వనున్నట్లు గురుకుల విద్యాలయాల సంస్థ ప్రకటించింది. ఈ సముదాయం 1,500 మంది విద్యార్థినులతో రాష్ట్రంలోనే అతిపెద్ద క్యాంపస్‌గా ఉంది. డిగ్రీ పరీక్షల అనంతరం ఇక్కడి విద్యార్థినులకు సివిల్స్ శిక్షణ ప్రారంభం అవుతుందని, ఈ మేరకు అనుభవజ్ఞుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొంది. అభ్యర్థులు జనరల్ ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్, మేథమెటికల్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, సైన్స్‌లను బోధించడంతోపాటు గతంలో సివిల్స్ మెయిన్స్‌కి అర్హత సాధించి ఉండాలని సూచించింది. అర్హతలున్న వారు ఈ నెల 12లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9010519559 నంబరులో ప్రిన్సిపల్ శారదను సంప్రదించాలని సూచించింది.

# చాట్ల సంతోషమ్మ దశదిన కర్మకు హాజరైన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఎర్రుపాలెం మండలం సకిన వీడు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ అమ్మమ్మ చాట్ల సంతోషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి దశదినకర్మలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎరుపాలెం మండల అధ్యక్షులు దోమందుల శామ్యూల్  ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ సక్కుర్తి ముత్యాలరావు  కూరపాటి రమేష్  బొబ్బిళ్ళపాటి కృష్ణాపూర్ చిత్రాల శ్రీనివాసరావు ఆనోకు కొండూరి రాజేష్  కిషోర్  తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :

2014లో మోదీ ప్రధానిగా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి వంటగ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరిగాయనీ సామాన్యుల నడ్డి విరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ విమర్శించారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె పేర్కొంటూ 2014లో రూ. 399గా ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర.. తాజా పెంపుతో రూ. 920కు చేరింది. అంటే పదకొండేండ్ల వ్యవధిలో గ్యాస్ ధరలు ఏకంగా 130. 57 శాతం పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్యారెల్ ముడిచమురు ధర నాలుగేండ్ల కనిష్ఠానికి చేరినప్పటికీ, దేశీయంగా ఇంధన ధరలను మాత్రం కేంద్రంలోని ఎన్డీయే సర్కారు సవరించకపోగా గ్యాస్ ధరలను పెంచింది. దీంతో కేంద్ర సర్కారు వైఖరిపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలపై అధిక భారాన్ని మోపుతున్న మోడీ ప్రభుత్వానికి రాబోయే కాలంలో మహిళలు తగిన బుద్ధి చెబుతారని మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ హెచ్చరించారు.






# దుండిగల్ మున్సిపాలిటీలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్

ప్రజా గొంతుక  కుత్బుల్లాపూర్

ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి  ఆదేశాల మేరకు దుండిగల్ మున్సిపాలిటీ లోని మల్లంపేట్ జనరల్ సెక్రటరీ దూసకంటి పద్మరావు  అధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి,  బొంగునూరి కిషోర్ రెడ్డి, రాము గౌడ్, ఎస్ ప్రకాష్, జి శ్రీనివాస్, జి . మల్లేష్, ఎస్ కృష్ణ, విజయ్, హరివర్ధన్ రావు, నాని, అభి, రేవంత్ రెడ్డి, సురేందర్  తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ రచయిత అంబేడ్కర్  త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ  జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.

# అంగన్ వాడీ కేంద్రంలో  పో షన్- పక్షం ...

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( ప్రజా గొంతుక):




గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దాలోనిపల్లి గ్రామంలో1,2 అంగన్ వాడి కేంద్రం లో. పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించ డం జరిగింది. తదుపరి ఈ కార్యక్రమంలో బాగంగా తల్లి పాల ప్రాముఖ్యత, కేవలం. తల్లిపాలు మరియు బిడ్డ మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి .. అవగాహన కల్పించారు .. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డను ఈ సమాజాన్ని అందించగలరవి, ముఖ్యమైన పాత్ర ప్రతి తల్లిదేనని దేశం యొక్క అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర తల్లిదేనని బాలింతలకు సూచించడం జరిగింది. కార్యక్రమం అనంతరం  బాలింతల గృహాలు దర్శించడం జరిగింది ఈ కార్యక్రమలో అంగన్వాడీ టీచర్లు వెంకటేశ్వరమ్మ, సువర్ణలు, తల్లులు, బాలింతలు,కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా కొనసాగుతున్న 'పది' మూల్యాంకనం, 32.63పూర్తి డిఇఓ రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :



జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సజావుగా కొనసాగుతుందని, బుధవారం వరకు 32.63 శాతం ప్రక్రియ పూర్తి అయిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కొనసాగుతున్న పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను ఆయన పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,3,4461 విద్యార్థుల పేపర్లు ఈనెల 15వ తేదీ నాటికి మూల్యాంకన ప్రక్రియలు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.గదుల్లో జరుగుతున్న మూల్యాంకనం ప్రక్రియను ఆయన పరిశీలించి అత్యంత జాగ్రత్తగా చేయాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను, అత్యంత పరిస్థితిలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్సకు సంబంధించిన మందులను ఆయన పరిశీలించారు. బుధవారం మూల్యాంకనం మూడో రోజుకు రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 6761, హిందీ 6089, ఇంగ్లీష్ 4144, లెక్కలు 7175, ఫిజికల్ సైన్స్ 8331, బయోసైన్స్ 5098, సోషల్ 5908 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఒ డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం వరకు మొత్తం 43898 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు తెలిపారు.అత్యంత పకడ్బందీగా జాగ్రత్తగా మూల్యాంకనం ప్రక్రియను సజావుగా జిల్లాలో సజావుగా జరుగుతుందని డిఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, యాదగిరి కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతా దేవి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నర రాఘవరెడ్డి స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):




చండూర్ మార్కెట్ యార్డ్ లో నర్రా రాఘవరెడ్డి పదవ ,వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు చండూరు మండల సిపిఎం కార్యదర్శి జేరిపోతుల ధనంజయ ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిట్యాల మండలం మట్టిమర్తి గ్రామానికి చెందిన సిపిఎం యోధుడు రాఘవరెడ్డి నకిరేకల్ లో 1967 ,1978, 1983, 1984 ,1989, 1994 సంవత్సరంలో నకరికల్లు నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందడం జరిగింది. నిజమైన ప్రతినిధి అంటే ప్రజలకు ఆదర్శంగా నర్రా రాఘవరెడ్డి ఒకరిని తెలిపారు. నేటితరం నర్రా రాఘవరెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధి అంటే నర్రా రాఘవ రెడ్డి లాగా నిబంధతకలిగిన ప్రజల్లో మమేకమై ప్రజల సమస్యల పరిష్కారం కోసం మాటలు చెప్పకుండా కాలయాపన చేయకుండా ప్రజలకు పని చేసే విధంగా ఉండాలని కోరారు. తన జీవితమంతా పోరాటంలోని సమస్యలతో కూడినప్పటికీ నమ్ముకున్న ఆశయం కోసం తుద కంట వరకు నిలబడ్డారు, నకిరేకల్ నియోజకవర్గంలో పెద్ద గ్రామ పంచాయతీలలో హైస్కూల్ నిర్మాణం చేయించి మంచినీటి సమస్య ఆరోగ్య సమస్య లేకుండా ప్రజలు ఆరోగ్యానికి గురిఅయినప్పుడు ,స్వయంగా వెంటబెట్టుకొని వైద్యం చేయించేవారు . ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో ఎస్ఎల్బీసీ స్వరంగం కై సాగిన పోరాటంలో నర్రారాఘవరెడ్డి ప్రముఖునిగా నిలిచారు .స్వర్గీయ మాజీ ఎన్టీ రామారావు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసరించుకోవాలని నర్రారాఘవరెడ్డి కోరారు.నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు గారినివెంటబెట్టుకొని ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకువెళ్లి లిఫ్టు ద్వారా పూర్తి చేయాలని ఆయన సూచించారని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించిన మహానీయుడు నర్రా రాఘవ రెడ్డి , ఆదర్శంగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధాన విధానాలపై పోరాటానికిసిద్ధం కావాలని పిలుపునిచ్చారు .పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను ఉపసరించుకొని , ఎడల రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేసి అసెంబ్లీని ముట్టడిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీలను వెంటనే ఆ పథకాలను అమలు పరచాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రీ పోతుల ధనంజయ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం ,చిట్టి మల్ల లింగయ్య , బి. స్వామి ఈరటి వెంకటయ్య, యాదయ్య ,నరసింహ ,అమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ,ఎస్ .కృష్ణయ్య, కావలి. బిక్షం .డి .జగన్ చిరంజీవి ,నరేష్ ,ఎస్ .శేఖర్, పి .శేఖర్ ,వి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి కుటుంబాలకునీడైనదిబోడుప్పల్

మేడిపల్లి మండలం 8 ఏప్రిల్ 2025 న్యూస్ టుడే బీబోడుప్పల్(ప్రజా గొంతుక ప్రతినిధి )



హైదరాబాద్ మహానగరంలో నివసించే పేద మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి నిర్మాణం అనేది ఒక కల ఆ కలను నిజం చేస్తూ పేద మధ్య తరగతి కుటుంబాలకు ఇల్లు ప్లాట్లు లభించే ముఖ్యమైన ఏరియాల్లో బోడుప్పల్ ఒకటి. హైదరాబాద్ మహానగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో జోరుగా అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయి. ఔటర్ రింగ్ రోడ్డుకు దగ్గర ఉండడమే కాకుండా గచ్చిబౌలి, హైటెక్ సీట్లకు దగ్గరగా ఉంది .ఐటీ కారిడార్ కు మెరుగైన కనెక్టివిటీ ఉండడం వల్ల ఐటీ ఉద్యోగుల సైతం ఇటు వైపే చూస్తున్నారు.ఉప్పల్ ,చర్లపల్లి రైల్వే స్టేషన్, ఎల్బీనగర్ ,నాగోల్, మౌలాలి రైల్వే స్టేషన్ లకు సమీపంలో ఉండటం అలాగే హైదరాబాద్ వరంగల్ హైవే కి దగ్గరగా ఉండటం వల్ల ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ రంగానికి పెట్టుబడులు పెట్టడానికి అనుకూలంగా ఉంది. ముఖ్యంగా పేద ,మధ్యతరగతి ఐటీ ప్రొఫెషనల్ కుటుంబాలకు చెందిన కుటుంబాలకు అనువైన ప్రాంతంగా మారింది. అపార్ట్మెంట్స్, గ్రేటెడ్ కమ్యూనిటీ హాల్స్, ఇండిపెండెంట్ ఇండ్లకు అధిక డిమాండ్ ఉంది. రోడ్లు, హాస్పిటల్స్ ,స్కూళ్లు ,కాలేజీలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, ఖరీదైన హెూటల్స్ మెరుగవుతుంటే ఇక్కడ అందుబాటులో ఉన్న ఫంక్షన్ హాల్స్ మరింత చేరువుతున్నాయి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే బోడుప్పల్ ధరలు చాలా వరకు అందుబాటులోనే ఉన్నాయి. ఇండ్లు ,ఇండ్ల స్థలాలు ఇండ్ల నిర్మాణం, వంటివి ధరలు అందుబాటులోనే ఉన్నాయి 200 నుండి ఆపైన గజాల వరకు కోటి నుండి ఆ పైన ధరకు బిల్డర్లు అమ్ముతున్నారు. రాబోయే మూడు ,నాలుగు సంవత్సరాలలో అభివృద్ధి బోడుప్పల్ వైపే జరిగే అవకాశం ఉంది.అందుకే పెట్టుబడులకు తగ్గట్టుగా రిజల్ట్స్ ఉంటాయని ఆర్థిక నిపుణులు పనులు అంచనా వేస్తున్నారు.

# రామారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో.సమాచార హక్కు చట్టం. బోర్డు లేకపోవడంతో. సమాచార

## హక్కు చట్టం. ఆల్ ఇండియా వర్కింగ్ సెక్రటరీ. జి.శ్రీనివాస్. అసహనం.

సందర్శించిన సమయంలో. కార్యాలయం లో. ఎవరు లేకపోవడం తో.అసహనం వ్యక్తం చేసిన. జి. శ్రీనివాస్

కామారెడ్డి /రామారెడ్డి. ప్రజాగొంతుక. కరుణాకర్




బ్రిటిష్ వారి నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగ బద్దంగా పరిపాలన కొనసాగుతున్న క్రమంలో ఆ ఫలితాలు క్షేత్ర స్థాయిలో భారత ప్రజానికానికి చేరుతున్నాయా లేదా...!అనే విషయాన్ని తెలుసుకుని ప్రభుత్వాల పట్ల ప్రజలల్లో విశ్వసనీయతను కోల్పోకూడదనే నేపథ్యంలో పాలనా పరమైన పూర్తి సమాచారం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సమాచార హక్కు చట్టాన్ని రూపొందించడం జరిగింది అందులో భాగంగానే దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా సమాచార హక్కు చట్టం నకు సంబంధించిన సూచన పట్టిక ఉండాలని ప్రభుత్వం ఉత్తర్వులు కూడా ఇచ్చింది కాని ప్రస్తుతం ఆ యొక్క సమాచార హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ పలు ప్రభుత్వ కార్యాలయాలు అందులో ఉండే ప్రభుత్వ అధికారులు ఆ యొక్క చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారు అందులో భాగంగానే కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండల కేంద్రంలోని తహశీల్దార్ %ఢ% ఎగ్జిక్యూటివ్‌మెజిస్ట్రేట్ కమ్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ సమాచార హక్కు చట్టానికి చెందిన సూచన పట్టిక లేకపోవడం పట్ల పలు సందేహాలు కలుగుతున్నాయి అనే అభిప్రాయాన్నిసమాచార హక్కు చట్టం ఆల్ ఇండియా వర్కింగ్ సెక్రటరీ గాడిచర్ల శ్రీనివాస్ వ్యక్తంచేశారు

# బెల్ట్ షాపుల మత్తులో తూలుతున్న జీవితాలు

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 9/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని



కొత్తగూడెం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో బెల్ట్ షాపుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. చట్టవిరుద్ధంగా వెలుస్తున్న ఈ షాపులు మద్యం అమ్మకాలకు అడ్డాలేకుండా పోవడంతో యువత, విద్యార్థులు, పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలు సమయపాలన పాటించాల్సి ఉండటంతో, చాలా మంది బెల్ట్ షాపులను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ 24 గంటలు మద్యం దొరుకుతుండటంతో, తాగే అలవాటు ఉన్నవారు దీనికి బానిసలుగా మారుతున్నారు.కాలేజీ విద్యార్థులు సరదాగా మొదలుపెట్టి, ఇప్పుడు మద్యం లేకుండా ఉండలేని స్థితికి చేరుకున్నారు. చదువుపై శ్రద్ధ తగ్గడంతో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇక యువకుల విషయానికొస్తే, సంపాదించిన డబ్బును మద్యానికి తగలేస్తూ కుటుంబాలకు ఆర్థికంగా భారంగా మారుతున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. రోజు కూలీ చేసుకునే వారు తమ కష్టార్జితాన్ని బెల్ట్ షాపుల ముందు పోసి, ఇళ్లకు ఖాళీ చేతులతో వెళ్తున్నారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారి, ఇంట్లో గొడవలు సర్వసాధారణం అయిపోయాయి.మద్యం మత్తులో కొందరు నేరాలకు కూడా పాల్పడుతున్నారు. చిన్న చిన్న గొడవలు పెద్ద ఘర్షణలకు దారితీస్తున్నాయి. మహిళలు తమ భర్తల తాగుడు అలవాటుతో తీవ్ర వేదనకు గురవుతున్నారు. పిల్లల చదువులు ఆగిపోతున్నాయి, కుటుంబంలో శాంతి కరువవుతోంది.బెల్ట్ షాపుల నిర్వాహకులు మాత్రం లక్షలు గడిస్తున్నారు. చట్టాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని, యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. దీని వెనుక కొందరు రాజకీయ నాయకులు, అధికారులు అండదండలు ఉన్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.స్థానిక ప్రజలు అనేకసార్లు ఈ బెల్ట్ షాపుల గురించి అధికారులకు ఫిర్యాదు చేసినా, చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. ఏదో ఒక మొక్కుబడిగా తనిఖీలు చేసి, స్వల్ప జరిమానాలు విధించి వదిలేస్తున్నారు. దీంతో బెల్ట్ షాపుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి, బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. లేదంటే, ఈ మత్తు మహమ్మారి ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుంది. యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుంది. బెల్ట్ షాపుల నిర్మూలన కోసం కఠినమైన చట్టాలు తీసుకురావడంతో పాటు, వాటిని పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అప్పుడే కాలేజీ విద్యార్థులు, యువకులు, పేద మధ్య తరగతి కుటుంబాలు ఈ మత్తు బారి నుండి బయటపడి, బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోగలరు.

# రాష్ట్రస్థాయి ర్యాంకులతో రామన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థినీలు.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 9 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో గత 18 సంవత్సరాల నుండి ఎంతో మంది విద్యార్థులకు నవోదయ, సైనిక్, టీజీ గురుకుల సెట్ లలో సీట్లు సాధించడంతోపాటు మండల, జిల్లా స్థాయిలో ఉన్నత స్థానాన్ని కైవసం చేసుకోవడం మండలం లోని కొప్పుల గ్రామ రామన్ కాన్సెప్ట్ స్కూల్ కే సాధ్యం.ఈ సంవత్సరం కూడా ప్రతి సంవత్సరం లాగే రాష్ట్రస్థాయి ర్యాంకులతో అత్యుత్తమ ఫలితాలు కనబరిచి ప్రభంజనం సృష్టించడం రామన్ కాన్సెప్ట్ స్కూల్ కే దక్కింది. నామని నిత్య శ్రీ, దిండిగాల జీవిక, బండారి వాసుదేవ్, బండారి సంజీయ్ కుమార్,ఆరె హర్షవర్ధన్,పొన్నం నిత్యశ్రీ, పల్నాటి కీర్తన, సామల జెయవర్మ, బండారి శాత్వికలు ఈ సంవత్సరం స్టేట్ ర్యాంకులు సాధించి నవోదయ, సైనిక్, టీ జీ గురుకులాలలో సీటు సంపాదించుకున్నారు. సీట్లు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు డైరెక్టర్ కల్లెపు సమ్మయ్య, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ మా పాఠశాలలో చదివి స్టేట్ ర్యాంకులు కొట్టి గురుకులాలలో సీటు సంపాదించి మా పాఠశాలకు మంచిపేరు తెచ్చిన విద్యారిని, విద్యార్థులు భవిషత్తు లో ఉన్నత శిఖరాలు అధిరోహించి కన్న వారికి, గురువులకు, కన్న ఊరికి మంచిపేరు తీసుకొస్తారని ఆశిస్తున్నామని అన్నారు.మాకు సహకరించిన విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన కళాశాల ప్రిన్సిపల్ పరంగి రవి


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




బల్మూర్ మండలం లోని రాంనగర్ లో 3వ రోజు నిర్వహిస్తున ఎన్.సి.సి వేసవి కాలం ప్రత్యేక శిభిరం కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులకు, గ్రామ ప్రజలకు మాదక ద్రవ్యాల - వినియోగం వలన జరిగే "అనార్థాల పై అవగాహన సదస్సు' ను కళాశాల ప్రిన్సిపల్ పరంగి రవి మాదక ద్రవ్యాల "నిరోధక అవగాహన సదస్సు" సమన్వయ కర్త డా.జి.లక్ష్మాగౌడ్,ఎన్.సి. సి ఇన్చార్జి ప్రోగ్రాం ఆఫీసర్ బి.జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు గ్రామ ప్రజలు, బల్మూర్ మండల పోలీస్ తో కలిసి రామ్ నగర్ లో అవనాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ పరంగి రవి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు భవితను పెంపొందించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు డా. దూప్ సింగ్, డా కె.అశోక్ కుమార్, డా. కె. కృష్ణగోపాల్,మల్లయ్య,గాయిత్రి, కిరణ్ కుమార్,డా బాలరాజు, ఆధ్యాపకేతర సిబ్బంది పి.నర్సింహులు, చాంద్ బీ,రేణుక,ప్రేమ్ నాయక్,హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, జి. నాగమల్లయ్య,సి.హెచ్ ప్రసాద్,ఎ.ఇ. ఓ శిరీష,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరు నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ పాదయాత్ర,

పాదయాత్రలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్. ప్రజా గొంతుక న్యూస్ రామచంద్రపురం ఏప్రిల్ 9,



పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో-కోఆర్డినేటర్ మరియు 111వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి, ఈ రోజు బీరంగూడ నుండి రుద్రారం గణేష్ గడ్డ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు, రుద్రారం గణేష్ గడ్డ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ హరీష్ అన్న గారితో కలిసి గణేష్ గడ్డ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి హరీష్ రావు మాట్లాడుతూ రాబోయేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని, అందుకు ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచే శ్రమించాలనీ దిశా నిర్దేశించారు. పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మధుసూదనాచారి , సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ , మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ , కార్పొరేటర్ మెట్టు కుమార్ , మాజీ మునిసిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి , లలిత సొమ్మారెడ్డి , జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు, గోవర్ధన్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐఎన్టిఎస్ఓ ఎగ్జామ్ లో శ్రీ చైతన్యవిద్యార్థులప్రతిభ

ప్రజా గొంతుక న్యూస్ /చోటుప్పల్




చౌటుప్పల్ మండల పరిధిలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ ఫైనల్ లెవల్ లో తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఏజీఎం టి సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు మొదటి బహుమతి రెండోభామతి మూడో బహుమతి నాలుగో బహుమతి ఐదవ బహుమతి కన్సోలేషన్ బహుమతి ప్రత్యేక గోల్డ్ మెడల్ బహుమతులు సాధించారని తెలుపుతూ విద్యార్థులను అభినందించారు అందులో భాగంగా ఘంట లతిక్ వర్ధన్ వర్ధన్ నాలుగో తరగతి విద్యార్థి మొదటి బహుమతిగా లెనోవో టాబ్ ను గెలుచుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి ప్రిన్సిపల్ శ్వేత బాన్స్ కోఆర్డినేటర్ ఈ కామేశ్వరి ప్రైమరీ ఇంచార్జ్ జె పరమేశ్వరి డీన్ దుర్గాప్రసాద్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గోపీచంద్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల మత్తులో తూలుతున్న జీవితాలు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



మధిర బోనకల్ చుట్టుపక్కల గ్రామాల్లో బెల్ట్ షాపుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. చట్టవిరుద్ధంగా వెలుస్తున్న ఈ షాపులు మద్యం అమ్మకాలకు అడ్డాలేకుండా పోవడంతో యువత, విద్యార్థులు, పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలు సమయపాలన పాటించాల్సి ఉండటంతో, చాలా మంది బెల్ట్ షాపులను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ 24 గంటలు మద్యం దొరుకుతుండటంతో, తాగే అలవాటు ఉన్నవారు దీనికి బానిసలుగా మారుతున్నారు. కాలేజీ విద్యార్థులు సరదాగా మొదలుపెట్టి, ఇప్పుడు మద్యం లేకుండా ఉండలేని స్థితికి చేరుకున్నారు. చదువుపై శ్రద్ధ తగ్గడంతో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇక యువకుల విషయానికొస్తే, సంపాదించిన డబ్బును మద్యానికి తగలేస్తూ కుటుంబాలకు ఆర్థికంగా భారంగా మారుతున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. రోజు కూలీ చేసుకునే వారు తమ కష్టార్జితాన్ని బెల్ట్ షాపుల ముందు పోసి, ఇళ్లకు ఖాళీ చేతులతో వెళ న్నారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారి, ఇంట్లో గొడవలు సర్వసాధారణం అయిపోయాయి. మద్యం మత్తులో కొందరు నేరాలకు కూడా పాల్పడుతున్నారు. చిన్న చిన్న గొడవలు పెద్ద ఘర్షణలకు దారితీస్తున్నాయి. మహిళలు తమ భర్తల తాగుడు అలవాటుతో తీవ్ర వేదనకు గురవుతున్నారు. పిల్లల చదువులు ఆగిపోతున్నాయి, కుటుంబంలో శాంతి కరువవుతోంది. బెల్ట్ షాపుల నిర్వాహకులు మాత్రం లక్షలు గడిస్తున్నారు. చట్టాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని, యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. దీని వెనుక కొందరు రాజకీయ నాయకులు, అధికారులు అండదండలు ఉన్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజలు అనేకసార్లు ఈ బెల్ట్ షాపుల గురించి అధికారులకు ఫిర్యాదు చేసినా, చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. ఏదో ఒక మొక్కుబడిగా తనిఖీలు చేసి, స్వల్ప జరిమానాలు విధించి వదిలేస్తున్నారు. దీంతో బెల్ట్ షాపుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి, బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. లేదంటే, ఈ మత్తు మహమ్మారి ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుంది. యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుంది. బెల్ట్ షాపుల నిర్మూలన కోసం కఠినమైన చట్టాలు తీసుకురావడంతో పాటు, వాటిని పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అప్పుడే కాలేజీ విద్యార్థులు, యువకులు, పేద మధ్య తరగతి కుటుంబాలు ఈ మత్తు బారి నుండి బయటపడి, బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోగలరు.

# దుబ్బతండా వాసి ఇస్లావత్ రవి కు డాక్టర్ రేట్

ప్రజా గొంతుక ఏప్రిల్ 9 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



అభినందనలు తెలియజేసిన మాజీ సర్పంచ్ ఇస్లావత్ చంద్రి లక్ష్మణ్ నాయక్ మరిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ దేవరకొండ మండలం స్వగ్రామం దుబ్బతండా నుండి పి హెచ్ డి వరకు మెరిసిన గిరిజన ఆణిముత్యం పేద కుటుంబంలో పుట్టి ఉన్నత లక్ష్యాలతో పట్టుదలతో ఉన్నత చదువులను సాధించిన ఇస్లావత్ రవి వ్యవసాయ కుటుంబం నుండి పరిశోధన వైపు అడుగులు తండా నుండి మెరిసిన పేద గిరిజన ముద్దుబిడ్డ తన బిడ్డ ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం డాక్టరేట్ రావడంతో గ్రామంలో పలువురు అభినందనలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు దేవరకొండ మండలం దుబ్బ తండ గ్రామానికి చెందిన ఇస్లావత్ రవి తండ్రి ఇస్లావత్ సత్రామ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఎం ఉపేందర్ కుమార్ పర్యవేక్షణలో %ూ ష్ట్రఎతీఱఅ బఱఱఅస్త్ర టతీఱఎవషశీతీఎ టశీతీ ఱఅవతీఱటఱఓఱ శీఱ శీట ఝశ్రీఝతీవ ఱఱ ఖఱఅతీశీఱఅ ఖజూజూశ్రీఱఓఱఎం% అనే అంశం పైన పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ గెజిట్ ద్వారా డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది ప్రస్తుతం ఆయన హైదరాబాద్లోని పల్లవి ఇంజనీరింగ్ కాలేజ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు

# వేసవి సెలవులలో తల్లిదండ్రులు తమ పిల్లలకు సూచనలు చేయాలి జోనల్ అధికారిణి విద్యా రాణి.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 9 కొండమల్లేపల్లి.




వేసవిలో తమ పిల్లలకు తల్లిదండ్రులు మంచి మంచి సూచనలు చేయాలని కొండమల్లేపల్లి సోషల్ వెల్ఫేర్ స్కూల్ జోనల్ అధికారి విద్యా రాణి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా పీపీఎల్ అధ్యక్షుడు ఆకులపల్లి శ్రీను, ఉపాధ్యక్షుడు గ్యార యాదగిరి ఆమెని కలిసి పలు విషయాలు చర్చించారు. విద్యార్థులకు పేరెంట్ మీటింగ్ పెట్టి తల్లిదండ్రులను కలుసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. పిల్లలకు ఏర్పాటు చేసే కార్యక్రమాలలో తల్లిదండ్రులకు అవకాశం కల్పిస్తే వారిలో ఉన్న భయం పోయి మంచిగా చదువుతారని సూచించారు. ఈ సందర్భంగా జోనల్ అధికారిని విద్యారాణి మాట్లాడుతూ వేసవి సెలవులలో తమ పిల్లలకు ఇంటి వద్ద సెల్ఫోనుకు బానిస కాకుండా చూసుకోవాలని అన్నారు. కుట్టు, అల్లిక పనులను నేర్పించాలని, పేపర్ చదివించాలని తల్లిదండ్రులతో వ్యవసాయ పనులలో పాల్గొనేలా చూడాలన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు పెంచేందుకు బంధుత్వం యొక్క విలువలను పిల్లలకు నేర్పించాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించి పెట్టే ఖర్చులను వారికి దగ్గరుండి చూపించాలని వారితో కూడా ఖర్చు పెట్టించాలని సూచించారు. రైతులు ఎంత కష్టపడితే మనం తినే ఆహారం లభిస్తుందో వాళ్లకు తెలిసేలా చేయాలన్నారు. పిల్లల కు ప్రవర్తన, వస్త్రధారణ, నడవడికపై ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శవరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .


వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 09 ఏప్రిల్ 2025.



నర్సంపేట నియోజకవర్గం లోని గురిజాల,కొండాపూర్, నర్సంపేట పట్టణం ద్వారకపేటలలో మూడు నూతన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రలకు శంకుస్థాపన చేసి పూజలు నిర్వహించిన గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు గ్రామాలలో 7.5 కోట్లతో నూతన విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి వాడలో ప్రతి ఒక్కరూ కూడా మీటర్ లు తీసుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ముఖ్య ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. అదే విధంగా గ్రామంలోకి అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,విద్యుత్ శాఖ అధికారులు, ఎమ్మార్వో ,ఎంపిడిఓ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండలంలో, సన్నబియ్యం సంబురం డిటి రఘునందన్.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య):



మర్రిగూడ మండలం లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం పట్ల ప్రజలు ఆనందోత్సవం,పడుతున్నారని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ ఎం .రఘునందన్ స్పష్టం చేశారు. బుధవారం మర్రిగూడ మండలంలో చౌక దుకాణాల వద్ద రేషన్ తీసుకున్న లబ్ధిదారుల నుంచి అభిప్రాయం సేకరించారు .సన్న బియ్యం నాణ్యత పరంగా మంచి క్వాలిటీగా ఉన్నాయని ప్రజలు తెలిపారు.

## కుర్వ పకీరప్ప నూతన గృహ ప్రవేశానికి హాజరైన...

నందిన్నె గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా కేటి దోడ్డిమండలం నందిన్నె గ్రామ%శీ%లో నూతన గృహప్రవేశ పూజలో పాల్గొని సంప్రదాయ బద్ధకంగా అక్షింతలు వేసి..గృహ యజమాని కురువ పకీరప్పకు శు భాకాంక్షలు తెలియజేస్తూ.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, నందిన్నె మహదేవ్, గిడ్డప్ప, గోకారప్పలు తదితరులు పాల్గొన్నారు.

## కుకునూర్ పల్లి రామాలయంలో పూజలు నిర్వహించిన

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు
ఘనంగా సన్మానించిన దేవాలయం ప్రతినిధులు



సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి గ్రామంలో 400 సంవత్సరాల చరిత్ర కలిగిన రామాలయ కళ్యాణ బ్రహ్మోత్సవాళ్ళో గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సీతారాముల ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం దేవస్థానం ప్రసాదం ఆలయం అధికారులకు అందజేయగా ఆలయం వారు శాలువతో రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన సాంబయ్య కుటుంబానికి ఆర్థిక సాయం.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 09 ఏప్రిల్ 2025.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఎల్లయ్య గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మాధవ నగర్ కాలనీ లో గత పది రోజుల క్రితం విద్యుత్ షాక్ తో మరణించిన అరికాల సాంబయ్య కుటుంబానికి దశదినకర్మలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వంచాటుకున్న మాధవ నగర్ కాలనీ స్వచ్ఛంద సంస్థ వారు. మృతుడు సాంబయ్యకు భార్య భవాని ,కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారి పేర్లు: గొడిశాల ప్రభాకర్, గాదె అశోక్, పోతుల రవీందర్, మంచాల సాంబ రాజు, పోతుల శేఖర్, మంచాల బక్కసదయ్య, రూపిక వెంకన్న, గాదె వెంకటేశ్వర్లు, మంచాల రఘు, మంచాల రజనీకాంత్, దాసరి రాజు, పాల్గొన్నారు.

## రాజాశ్రీకాంత్‌రెడ్డినీపరామర్శించిన

ఎమ్మెల్సీ అంజి రెడ్డి ప్రజాగొంతుక(( పాపన్నపేట ఏప్రిల్ 9)



పాపన్నపేట మండలంలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన రాజా శ్రీధర్ రెడ్డి మరణించినందున వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్సీ అంజి రెడ్డి కొనియాడారు. ద్వాదశ దినోత్సవ కర్మ కార్యక్రమానికి విచ్చేసిన అంజి రెడ్డి, రాజా శ్రీకాంత్ రెడ్డిని పరామర్శిస్తూ శ్రీధర్ రెడ్డి మరణం గూర్చి అడిగి తెలుసుకున్నారు వీరితోపాటు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి,మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బి.కొండ రాములు మాజీ అధ్యక్షులు సంతోష్ చారి ఓ వి సి మోర్చా నాయకులు మల్లెం నారాయణ ఎస్సీ మోర్చా నాయకులు ఇమ్మానియేల్ ధోలాపూర్ మాజీ సర్పంచ్ అంజయ్య ఎల్లేష్ సుంకర కిష్టయ్య లక్ష్మణ్ శేఖర్ సంతోష్ రెడ్డి యువ నాయకుల సతీష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్.ఎస్.యూ.ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం

ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు రామావత్ సంతోష్ నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఎన్.ఎస్.యూ.ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రామావత్ సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఎన్.ఎస్.యూ.ఐ ద్వారా ఎంతోమంది నాయకులు ఎదిగారని, విద్యార్థుల హక్కుల కోసం ఎప్పటికప్పుడు పోరాడే సంఘంగా ఎన్.ఎస్.యూ.ఐ నిలుస్తుందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.ఛత్రు నాయక్,సీనియర్ నాయకులు కాశన్న యాదవ్, పట్టణ అధ్యక్షులు రఘురాం,మహబూబ్ అలీ, బలరాం నాయక్,తాలూకా అధ్యక్షుడు లడ్డు యాదవ్, కాట్రావత్ వినోద్, సోహెల్,అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ తరగతి అడ్మిషన్ల లో సీట్లు సాధించినకోనాపురం విద్యార్థులు

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ). 09 ఏప్రిల్ 2025.

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని, కోనాపురం గ్రామానికి ఎంపీ, యుపిఎస్ విద్యార్థులు

2025-2026 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన , తెలంగాణ గురుకులం ఎంట్రెన్స్ లో, కొత్తగూడ మండలంలోని , కోనాపూర్ పాఠశాల నుండి ఎంట్రెన్స్ ద్వారా ఆరుగురు విద్యార్థులు సీటు సాధించినారు. సీటు సాధించిన విద్యార్థులు.

1. బొల్లం చరణ్య
2. పెద్దిరెడ్డి ఉదవ రెడ్డి
3. షైక్ రెజీనా
4. మారెడ్డి అవినాష్ రెడ్డి
5. మనుబోతుల రుత్విక్
6. ఆలూరి అనిరుధ్

సీట్లు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపయ్య, సహోపాధ్యాయురాలు శ్రీలేఖ, ఉపాధ్యాయుడు సురేష్ వారిని అభినందించారు.

## ఘనంగా ఎన్ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 9) సూర్యాపేట:



జిల్లా కేంద్రంలో బాలుర వసతి గృహంలో నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా 55వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు బంధం విష్ణు నాని ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి అరటి పండ్లి పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్ఎస్ యు వై పోరాడుతుందని తెలిపారు. ఎన్ఎస్ యు ఐ ని బలోపేతం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు చింత నవీన్, చివ్వెంల మండల అధ్యక్షుడు దేవరకొండ సాయి కృష్ణ మామిడి మహేందర్ ప్రభాకర్, సాయి సందీప్, అజయ్ శివ మహేష్ రాజేష్ వినేయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిస్సాపిసిసి అధ్యక్షుని కలిసిన అద్దంకి దయాకర్

మేడిపల్లి మండలం 8 ఏప్రిల్ 2025
ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే హైదరాబాద్,

తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవలే తెలంగాణ శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన అద్దంకి దయాకర్ మాజీ కేంద్ర రైల్వే శాఖ మంత్రివర్యులు ఒడిస్సా రాష్ట్ర పిసిసి అధ్యక్షులు శ్రీ భక్త చరణ్ దాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది ఈ సందర్భంగా చరణ్ దాస్ ఇటీవలని ఎమ్మెల్సీగా ఎన్నికైన అద్దంకి దయాకర్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది





## వంట గ్యాస్ ధర తగ్గించాలి దబ్బుటి శేఖర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధర తగ్గించాలని కోరుతూ పేద , మధ్య తరగతి ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడిందని పేద ప్రజల ను దృష్టిలో ఉంచుకొని పెంచిన వంట గ్యాస్ ధర ను వెంటనే తగ్గించాలని కోరుతూ సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ కేంద్ర ప్రభుత్వానికి పత్రిక ముఖంగా తెలియజేశారు. గ్యాస్ సిలిండర్ ను ప్రజలకు ఇంటి దగ్గర సప్లై చేయకుండా రోడ్డుమీద వేసి గ్యాస్ ధర కాకుండా అదనంగా 50 రూపాయల నుంచి వంద రూపాయలు వసూలు చేస్తున్న గ్యాస్ ఏజెన్సీ ల పై అధికారుల స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.





## సన్న బియ్యం సంబురం...

సీఎం రేవంత్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే టి,రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆశన్న గౌడ్ కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఐనపూర్ గ్రామములో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆశన్న గౌడ్ అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సన్నబియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ అయినపూర్ గ్రామా రైతులకి 2,20,000,00 రూపాయలు రునమాఫీ అయ్యాయని రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలోనే జరుగుతుందనని అన్నారు.అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను పొట్ట పద్మమ్మకు 21000, రూపాయలు,ప్యాటా పద్మమ్మ కు 28000 రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జనార్దన్ గౌడ్, సాయిలు,రవి కుమార్ గౌడ్, వెంకటయ్య,రాములు,చెన్నమ్మ, రాజు,రాములు,జంగీర్, అంజిలయ్య,నర్సిములు,కృష్ణ, మైబు,భీమయ్య,మైబయ్య, ఎల్లప్ప,బసంతయ్య,అంజిలయ్య, వెంకటయ్య,వెంకట్,అంజిలయ్య, పాండు,దస్తయ్య,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభ కోసం సాగుతున్న పనులు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 09 ఏప్రిల్ 2025.

బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ నిర్వహణ లో భాగంగా పార్కింగ్ స్థలాల్లో వాహనాల రాకపోకలకు అనుగుణంగా ర్యాంప్ ల నిర్మాణం మరియు ఇతర పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి , వొడితెల సతీష్ .బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కేసీఆర్ నాయకత్వంలో ఈనెల 27 న వరంగల్ ఉమ్మడి జిల్లా ఎల్కతుర్తి లో ,బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ మహాసభ పనుల నిర్వహణలో భాగంగా వివిధ జిల్లాల నుంచి రానున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల పనులను ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. మరియు వొడితెల సతీష్ బాబు.



# జ్యోతి రావు పూలే జయంతిని జయప్రదం చెయ్యండి .

కరపత్రాలను విడుదల చేసిన బిఎస్పీ మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9( ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని పార్టీ మల్దకల్ మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..దేశంలో విద్యాభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో హంటర్ కమిషన్ సంప్రదించి విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహాపురుషుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని.విద్య ద్వారానే కుల నిర్మూలనజరుగుతుందని భావించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజల కొరకు విద్యను నేర్పించాల్సిన అవసరం ఉందని భావించి.. చిన్నతనంలోనే సావిత్రిబాయి పూలేని వివాహమాడి ఉపాధ్యాయు రాలుగా తయారు చేసిన ఘనత కేవలం పూలే కి చెందుతుందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు విద్య వ్యాప్తికై అహర్నిశలు కృషి చేశారని ఈ సంద ర్భంగా వారి సేవలను కొనియాడారు. అలాంటి త్యాగమూర్తులను స్మరించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను వచ్చే నెల 11వ తేదీన నిర్వహించడం జరుగుతుం దన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నాయకుల కార్యకర్తలు, హాజరై విజయవంతం చేయాలన్నారు. కరపత్రాలు విడుదల చెసిన వారిలో పందు, సుందరాజు, తిమ్మక్క లు ఇతరులు ఉన్నారు.

# శ్రీ సాయిగణేష్ ఆస్పత్రి ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్, న్యూస్, (ఏప్రిల్ 9)సూర్యాపేట:



తల్లి, పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం తమ హాస్పిటల్ నందు ప్రత్యేక శ్రద్ద వహిస్తామని శ్రీ సాయిగణేష్ ఆస్పత్రి నిర్వాహకులు రవి, రాము, సందీప్ చౌదరిలు అన్నారు. బుధవారం నాడు విద్యానగర్ నందు త్రివేణి కాలేజ్ పక్కన గల భవనం నందు శ్రీసాయిగణేష్ ఆస్పత్రి ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు వెంటిలేషన్ సౌకర్యం లభిస్తుందని, అత్యాధునిక సేవలు సాధారణ ధరకు లభిస్తాయని చెప్పారు. అప్పుడే పుట్టిన శిశు వుకు సంబంధించిన అన్నిరకాల వైద్య సేవలు, స్త్రీల కు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు తమ ఆసుపత్రి నందు చికిత్స లభిస్తుందని అన్నారు. తమ హాస్పిటల్ నందు ఆదివారం నాడు న్యూరో పిజిషియన్, మంగళవారం నాడు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ అందుబాటులో వుంటారని చెప్పారు. తల్లి పిల్లలకు సంబంధించిన వ్యాధుల చికిత్స కోసం హైదరాబాదు, ఖమ్మం వంటి దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా తమ ఆస్పత్రి నందు వైద్య సేవలు అందిస్తున్నామని, సూర్యాపేట జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్ లు డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ చంద్రలోకె, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రీలత చౌదరి , పిఆర్ వొలు విజయ్, రమేష్, వెంకటేశ్వర్లు, రంజిత్ ,ఇంకా యామా ప్రభాకర్, ముషం హరి తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడు కుటుంబానికి అండగా పూర్వ స్నేహితులు.

సృష్టిలో స్నేహాన్ని మించింది మరొకటి లేదు. ఆపదలో ఉన్న తోటి మిత్రుడు కుటుంబానికి అండగా మేమున్నాం.
కుటుంబానికి బాసటగా నిలిచారు చిన్ననాటి స్నేహితులు. ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్.



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని పాఠశాలలో కల్లేపల్లి మురళి బాల్య మిత్రులతో కలిసి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేశాడు. తన తోటి స్నేహితులు వివిధ వృత్తుల్లో స్థిరపడి ఉండగా చిన్ననాటి స్నేహితుడైన కల్లేపల్లి మురళి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో మురళి భార్య సైతం మృతి చెందడంతో ఆ కుటుంబ పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు తమకు తోచిన విధంగా డబ్బులను జమ చేసి దాదాపు 18,500 కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా చిన్ననాటి మిత్రుడు పిల్లలకు తామంతా అండగా ఉన్నామని కష్ట కాలంలో ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు ఆ పిల్లలకు మార్గదర్శకం చూపే విధంగా ఆలోచనలు చేస్తూ అండగా ఉంటున్నారు. చిన్ననాటి మిత్రుడికి మేమంతా అండగా ఉన్నామంటూ చేయూతని అందించడం గొప్పదనమని స్థానికులు కొనియాడారు.

# సన్న బియ్యం పథకం పేద ప్రజల పాలిట వరం

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దాసరి యాదగిరి యాదవ్.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 9 కొండమల్లేపల్లి.







కొండమల్లేపల్లి మండలం ధోనియాల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పేద ప్రజల పాలిట ఒక వరం అనీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దాసరి యాదగిరి యాదవ్ అన్నారు.పూర్తి వివరాలకు వెళితే బుధవారం రోజున సన్న బియ్యం లబ్ధిదారులు ఇంటి వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సన్నబియ్యం పథకం గురించి వారితో చర్చించి ధోనియాల గ్రామంలో వాళ్ళ నివాసంలోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్న బియ్యం భోజనాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి యాదగిరి యాదవ్ మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో ప్రచారం ఆర్భాటం తప్ప ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ సన్న బియ్యం పథకం మధ్యతరగతి కుటుంబాలకు చాలా ఆసరాగా నిలుస్తుంది అని డబ్బులు పెట్టి కొనలేని స్థితిలో ఉన్నవారికి ఈ యొక్క ప్రభుత్వ పథకం మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. టిపిసిసి సభ్యులు డాక్టర్ వేణుధర్ రెడ్డి. కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి. మేకల శ్రీనివాస్ యాదవ్ మేరెడ్డి సందీప్ రెడ్డి. అబ్బనబోయిన శ్రీనివాస్. గుండాల కొండలు. బాతుక రామకృష్ణ.ఈడమౌని సైదులు. గుండాల శ్రీను. మేకల మహేష్. అందుగుల సీతయ్య. ఎలిమినేటి రాములు.బత్తుల శ్రీనయ్య. దాసరి కృష్ణయ్య. ఎలిమినేటి దావీదు. దాసరి సత్యనారాయణ. గుండాల నాగరాజు.దాసరి అంజయ్య. ఈడమౌని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న ఇండ్లను, బాధితకుటుంబాలను పరిశీలించి, వారికుటుంబసభ్యులనుఓదార్చిన. ఎమ్మె ల్యే డా. మురళీ నాయక

ప్రజా గొంతుక/ కేసముద్రం /ఏప్రిల్/ 9

నేడు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పీక్ల తండా , క్యాంపు తండా, నారాయణపురం గ్రామాల్లో వడగండ్ల వర్షంతో నష్టపోయిన వరి,మొక్క జొన్న పంటలను ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు నష్టపరి హారాన్ని అందించేందుకు కృషి చేస్తానన్నారు. దెబ్బతిన్న మొక్కజొన్న, వరి, పంటలను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు.అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులు అధైర్య పడ వద్దని అండగా ఉంటానని ఎమ్మె ల్యే డా. మురళీ నాయక్ భరోసా ఇచ్చారు.పీక్ల తండా గ్రామపంచాయతీ వాచ్య తండాలో అకాల వర్షానికి దెబ్బతిన్న ఇండ్లను,బాధిత కుటుంబాలను పరిశీలించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,మాజీ టీపీసీసీ సభ్యులు దస్రు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి దయాకర్, డైరెక్టర్ గుగులోత్ వీరన్న నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, జిల్లా యూత్ నాయకులు గుగులోత్ నరేష్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, రైతులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కేంద్రం కుట్రలను తిప్పి కొడదాం..

కేంద్రం రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు..అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి కుల, మతాల మధ్య చిచ్చు పెట్టడమే బిజెపి ఎజెండా..
పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారుప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఎలిగేడు మండలం ర్యాకల్ దేవుపల్లి గ్రామం నుండి రాములపల్లె గ్రామం వరకు బుధవారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పెద్ద పెద్ద కుబేరుల కాసేందుకే రాజ్యాంగ సవరణకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. వీటిని తిప్పి కొట్టే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఏఐసీసీ అగ్రనేత చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజలు, ముఖ్యంగా అనగారిన వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చి బిజెపి మాట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాలల్లో డబ్బులు జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పైసా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయడం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడుపులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు.స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగల్ విండో చైర్మన్లు డైరక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎలిగేడు మండల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మెన్ ఇంగిలే రామారావు....

ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్.




హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ని బుధవారం హుజరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అపర భద్రాద్రిగా పేరు పొందిన ఇల్లంతకుంట లోని సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన శ్రీనివాస్ జీ ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని రామారావు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాటు కోసం అహర్నిశలు కష్టపడ్డ పోలీసులకు తమ పాలకవర్గం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపానని బ్రహ్మోత్సవాల విజయవంతం కావడానికి పోలీస్ శాఖ అందించిన సహకారం మరువలేనిదని రామారావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్, గోలి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులతో. సమీక్షా.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.



రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది, అధికారులు వెరిఫికేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ధరణీ, ఎల్.ఆర్.ఎస్., రాజీవ్ యువ వికాసం అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్ అధికారులు ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హతల మేరకు ఉన్నతాధికారుల లాగిన్ కు పుష్ చేయాలని సూచించారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే జిల్లా పౌర సరఫరాల అధికారినీ సంప్రదించాలని తెలిపారు. ఆయా ఆర్డీఓ లు, సబ్ కలెక్టర్ పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వెరిఫికేషన్ చెయ్యాలని, పరిశీలన చేసిన వాటి యొక్క సంతకంతో కూడిన ప్రతులను ఉన్నతాధికారులకు సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన వారికి మార్క్ అవుట్ ఇవ్వాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు చేసుకోలేని నిరుపేద కుటుంబాలకు స్వయం సహాయక బృందాల నుండి రుణాలు ఇప్పించాలని తెలిపారు. ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారుల రీమార్కులు పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని తెలిపారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించుకున్న వారి రిపోర్టులు, ఫోటోలు యాప్ లో అప్లోడ్ చేయాలని, మొదటి దశ క్రింద నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు సమర్పణలు దరఖాస్తు దారులకు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలను తహసీల్దార్లు వెంటనే పరిశీలన చేసి సర్టిఫికెట్స్ అందించే ఏర్పాటు చేయాలని, ఇప్పటివరకు పెండింగులో ఉన్న వాటికి వెంటనే సర్టిఫికెట్స్ అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. ధరణీ లో పెండింగులో ఉన్న వాటిని పరిశీలించి పుష్ చేయాలని, ఫార్వర్డ్ చేసిన వాటి ఫైల్స్ ను పంపించాలని తెలిపారు.రాజీవ్ యువ వికాసం దరఖాస్తు దారులు పలు సమస్యలకు జిల్లా కేంద్రం నకు సంప్రదిస్తున్నారని, ప్రతీ మండలంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి హెల్ప్ డెస్క్ ద్వారా సమస్యలు నివృత్తి చేయాలని తెలిపారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తు హార్డ్ కాపీలను ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు మండలాల్లో పర్యటించి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 15 వ తేదీ నుండి వెరిఫికేషన్ ప్రారంభించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, ఆర్డీఓ వీణ, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పలు శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా నిలుస్తున్న పోతుల రామన్న...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో పలు నిరుపేద కుటుంబాలకు, మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన సామాజికవేత్త పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు.జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గద్ద బాలమణి కుటుంబానికి ఆర్థిక సహాయం గా సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు పోతుల రాములు యాదవ్ 5000 రూపాయలు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపద ఉందని ఇంటికి వచ్చి అడగకుండానే ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ ధన్యవాదాలు తెలియజేస్తు ,రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా బుడిగేరామచంద్రం,కోక్కలకొండబాబు ,నర్సింగ ఎల్లేష్, దత్తరపు లాజర్ ,శ్రీపతి అనిల్ కుమార్, మామిడి ఐలయ్య, సంగమల్ల మల్లేష్ ,నీల పాపయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## కొమరగాని శంకర్ గౌడ్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి ఖాజాగూడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమరగాని శంకర్ గౌడ్ (75 ) మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ బుధవారం శంకర్ గౌడ్ ఖాజాగూడలోని నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.శంకర్ గౌడ్ కుటుంబసభ్యులను పరామర్శించారు.




## సమస్యలను పరిష్కరించాలని రాంనరేశ్ నగర్ కాలనీ వాసుల వినతి

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాగొంతుక) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో విధులు నిర్వహించిన అంగన్ వాడీలకు ఇప్పటి వరకు అందుకు సంబంధించిన అలవెన్స్‌లను చెల్లించలేదని, వెంటనే చెల్లింపులు చేయాలని కోరుతూ సీఐటీయూ శేరిలింగంపల్లి నాయకుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ, శేరిలింగంపల్లి అంగన్ వాడీ టీచర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత నవంబర్ నెలలో నిర్వహించిన కుల గణన సర్వేలో తాము విధులు నిర్వహించామని తెలిపారు. అందుకు గాను ప్రభుత్వం ఒక్కో అంగన్ వాడీకి రూ.10వేల చెల్లించేందుకు అంగీకరించిందని అన్నారు. కానీ ఇప్పటి వరకు సదరు అలవెన్స్‌లకు గాను చెల్లింపులు చేయలేదని, వెంటనే ఆ చెల్లింపులు పూర్తి చేయాలని వారు కోరారు.



## కాలనీ వాసులతో కలసి వరదనీటి కాల్వ నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 09 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాల్వ నిర్మాణ పనులను పరిసర ప్రాంత కాలనీల వారి విజ్ఞప్తి మేరకు మార్పు చేర్పుల కోసం ఎస్ఎన్డిపి అధికారులు, కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాల్వ నిర్మాణ పనులను, పరిసర ప్రాంత కాలనీల వారి విజ్ఞప్తి మేరకు మార్పు చేర్పుకు ఎస్ఎన్ డి పి అధికారులు, కాలనీ వాసులతో కలసి పరిశీలించి, సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, వీడియ కాలనీ ఎఫ్సిఐ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు వరద నీటి కాలువ నిర్మాణ పనులలో కొన్ని మార్పు చేర్పులను చేసే విధంగా సంబంధిత అధికారులు కాలనీవాసులతో కలసి చర్చించడం జరిగిందని, ఈ సమస్యను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి సమస్యపై చర్చించి త్వరలోనే పనులను పున ప్రారంభించి పూర్తిచేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు ఉమాకిషన్, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, కప్పెర రమేష్, కాలనీ వాసులు రవీందర్ రెడ్డి, జగన్, ఎం వి రావు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.